APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 21 డిసెంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 105 | పేజీలు : 12 | వెల : 5/-



## లొంగుబాటు అవకాశం అదృష్టం

2 లో..



# బాపొచ్చిండు!

- కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ
- నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ
- ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బిఆర్ఎస్ సిద్ధం
- మీడియాతో వివరాలు వెల్లడించనున్న కెసిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు.నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను

మిగతా 2వ పేజీలో..



# ఉప రాష్ట్రపతి వచ్చారు!

- హైదరాబాద్ చేరుకున్న సీపీ రాధాకృష్ణన్
- స్వాగతం పలికిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ద్రౌపది ముర్ము ఇప్పటికే నగరానికి రాగా.. శనివారం సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఆయన చేరుకోగా.. మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘనస్వాగతం పలికారు. నేడు జరిగే పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల ముగింపు సదస్సులో ఉప రాష్ట్రపతి పాల్గొనున్నారు. మరోవైపు శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి.. రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈరోజు గచ్చిబౌలిలో బ్రహ్మ కుమారిస్ శాంతి సర్వోవర్‌ను ఆమె

మిగతా 2వ పేజీలో..



## పంచాయితీ ఫలితాల్లో

# రేవంత్ డంగ్

- ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే
- కెసిఆర్ ఫీల్డ్‌లోకి రాకున్న అద్భుత ఫలితాలు
- తాండూరు నియోజకవర్గ సర్పంచ్‌లతో కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ప్రస్తుత పంచాయితీ ఫలితాలు చూశాక, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు చూసి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదు.. పంచాయతీ ఎన్నికల ఫలితాల విషయంలో రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో ఐదు నిమిషాలకే మాట మార్చారు అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కేసీఆర్ కాలు బయట పెట్టకపోయినా గులాబీ సైనికులు అద్భుతంగా పోరాడారు, ప్రభుత్వం భయపడే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ అన్నారు. తమకు ఉన్న హక్కులు, నిధులు, విధుల గురించి కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. రాజ్యాంగం ప్రకారం ఐదంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు సొంత ఆస్తులు, డబ్బులు కావని పేర్కొన్నారు. నాన్స్ కమిషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన నిధులు ఇస్తారని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో ఫైనాన్స్ కమిషన్ ద్వారా రూపాయి వస్తే..మరో రూపాయి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. గ్రామ పంచాయతీలకు పథకాలను ఆపే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. తాండూర్ నియోజకవర్గంలో నూతనంగాఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్ తెలంగాణ

మిగతా 2వ పేజీలో..



# బిజెపిలో చేరిన నటి ఆమని

## మోడీ నాయకత్వంపై విశ్వాసంతో చేరినట్లు వెల్లడి

**హైదరాబాద్-నీలగిరివార్త:**

టాలీవుడ్ సీనియర్ నటి ఆమని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. శనివారం ఆమె అధికారికంగా భారతీయ జనతా పార్టీ లో చేరారు. హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు,కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సమక్షంలో ఆమని బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. రాంచందర్ రావు ఆమెకు పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వా



నించారు. ఆమనీతో పాటు ప్రముఖ సినీ మేకప్ ఆర్టిస్ట్ శోభలత కూడా ఇదే వేదికపై కాషాయ గూటికి చేరారు. పార్టీలో చేరిన తర్వాత ఆమని మీడియాతో మాట్లాడుతూ.. తన మనసులోని మాటను పంచుకున్నారు ప్రధాని నరేంద్ర

మిగతా 2వ పేజీలో..



# సీఎం రేవంత్‌రెడ్డిపై మూడు కేసులు!

- ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు
- నాంపల్లి కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాంపల్లి ప్రజాప్రతినిధుల స్పెషల్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ, తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసుల విచారణకు ఆయన హాజరు కావడం విశేషం. మూడు కేసులు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు లేదా రాజకీయ కార్యక్రమాల సందర్భంలో నమోదయినవి. గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. కోర్టులో

మిగతా 2వ పేజీలో..

# 16 మంది ఎమ్మెల్యేలపై పంచాయితీ!

- పల్లె పోరులో సక్రమంగా పని చేయలేదని టీ పీసీసీ గుర్తింపు
- ఆయా ఎమ్మెల్యేలపై పీసీసీ చీఫ్, సీఎం, స్టేట్ ఇన్‌చార్జ్ ఆగ్రహం
- పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

**హైదరాబాద్ - నీలగిరివార్త :**

పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఇటీవలి ఫలితాలపై పోస్ట్మార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని



ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది.మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది.31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది.3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు. అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల

మిగతా 2వ పేజీలో..



## రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు

- పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల
- ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర

2 లో..



## ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

- జాబ్ క్యాలెండర్ ఉండాల్సిందే
- లేకుంటే యువత భవిష్యత్ దెబ్బతింటుంది
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2 లో..

# ప్రభాకర్‌రావు పలికేనా?

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు
- ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం
- ఆధారాలు రాబట్టే యత్నాల్లో అధికారులు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వేగం పెంచింది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు.ఈ నేపథ్యంలో సిట్ అధికారులు శనివారం నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు సుప్రీం కోర్టు పొడిగించింది. ఇందులో భాగంగా ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి



విచారణ చేపట్టనున్నారు. వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలున్నాయని పోలీస్‌వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కీలకఆధారాలు,మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్‌రావును

మిగతా 2వ పేజీలో..

# 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి

- ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ
- ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం
- స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**అనకాపల్లి- నీలగిరివార్త :**

2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 86 మెట్రిక్ టన్నుల చెత్త ఉంచి పోయిందని.. అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త తొలగించామని తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రి



య 100శాతం పూర్తిచేస్తామని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఇందులో భాగంగా తాళ్ళపాలెంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల సీఎంలతో సమగ్ర చర్చ జరిపి నిర్వహణ అప్పగించారన్నారు. ఏ కార్యక్రమం అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయాలు సాధించగలమని చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది గ్రీన్ సోల్జర్లని.. వారికి అభివాదాలు తెలియజేశారు. రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ ను కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి

మిగతా 2వ పేజీలో..

## రెండేళ్ల తరవాత వచ్చేది మేమే

- అప్పుడు మిమ్ములను డ్యాన్స్ ఆడిస్తాం
- కాంగ్రెస్‌పై మాజీమంత్రి తలసాని వ్యాఖ్యలు

2 లో..



## కడియం గారూ స్వాగతం

- జిల్లాలో ఫ్లెక్సీ కలకలం
- పోలీసుల ప్రవేశంతో ఉద్రిక్త పరిస్థితులు

2 లో..



నీలగిరి వార్త

ఆదివారం
21- 12- 2025

# కడియం గారూ స్వాగతం

## జిల్లాలో ఫ్లెక్సీ కలకలం



**జనగామ- నీలగిరివార్త :** జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్‌లో ఫ్లెక్సీల రాజకీయం హాట్‌టాపిక్‌గా మారింది. తిరుమలనాథ స్వామి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ శ్రీకారోత్సవానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్వాగతం అంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ రాజకీయంగా చర్చకు దారితీసింది. ఫ్లెక్సీతో బీఆర్ఎస్ శ్రేణులు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. తమ పార్టీలోనే ఉన్నట్టు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు లిఖితపూర్వకంగా కడియం శ్రీహరి వివరణ ఇవ్వడంతో ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేశామని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. ఓవైపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫోటో.. మరోవైపు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఫోటోలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం స్టేషన్ ఘన్‌పూర్ ఫ్లెక్సీ పాలిటిక్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బీఆర్ఎస్ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు

- పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల
- ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర

**హైదరాబాద్- నీలగిరివార్త :** రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడంతో పాటు, ఇందు కోసం ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

# రెండేళ్ల తరవాత వచ్చేది మేమే

## కాంగ్రెస్‌పై మాజీమంత్రి తలసాని వ్యాఖ్యలు

**హైదరాబాద్- నీలగిరివార్త :** కాంగ్రెస్‌లో చేరినా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పుకునే ఆ పది మంది ఎమ్మెల్యేల జీవితం 'సిగ్గులేని సంసారం'అంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శలు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. స్పీకర్ విచిత్రమైన తీర్పు ఇచ్చారని, ఆ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో ఉంటే తమతోపాటు వచ్చి కూర్చోవాలని సవాల్ విసిరారు. 'చేర్చుకున్న వాళ్లు మా వాళ్లు కాదు' అని కాంగ్రెస్ చెబుతోందని ఎగతాళి చేశారు. కేసీఆర్.. తెలంగాణ సాధన వల్లే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని, లేకపోతే వారికి పదవులే లేవని తలసాని చెప్పారు. 'ఇంకా రెండేళ్లే... తర్వాత మనమే వస్తాం. ఎలా డ్యాన్స్ ఆడిస్తామో అలా ఆడిస్తాం' అని తలసాని హెచ్చరికలు జారీ చేశారు.

# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

## తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్-నీలగిరివార్త :** పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని.. ముందస్తు ప్రణాళికతోనే వారిలో విశ్వాసం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్తూ కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని.. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకూ ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు.

# లొంగుబాటు అవకాశం అదృష్టం - మాజీ మావోయిస్టులు

- పోలీస్ సహకారం మరువలేనిది - మాజీ మావోయిస్టులు వారి కుటుంబ సభ్యులు.
- చైతన్య దీపిక మందకృష్ణ మాదిగ..
- నిండు మనసున్న ముఖ్యమంత్రి.. రేవంత్‌రెడ్డి







**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి:** దేశవ్యాప్తంగా లొంగిపోతున్న మావోయిస్టులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎర్ర తివాచీలు పరిచి చెక్కు రూపంలో అధిక మొత్తంలో నగదు, పునరావాసం, స్వయం ఉపాధి అవకాశాలు అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కాసిరెడ్డిపల్లి గ్రామంలో ఒకే కుటుంబం నుంచి మూడు దశాబ్దాల క్రితం దశల వారీగా మావోయిస్ట్ ఉద్యమంలో చేరి రెండు దశాబ్దాల క్రితం అజ్ఞాత జీవితం విడి జనజీవన స్రవంతిలోకి వచ్చిన మాజీ మావోయిస్ట్ సోదరులు, కుటుంబ సభ్యుల పై స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి సదురు ఆ కుటుంబాన్ని కలిశారు. నలుగురు సోదరులు మావోయిస్టులుగా పోలీస్ రికార్డులో పేరు ఉన్నా నేపథ్యంలో మాజీ మావోయిస్టులు అందించిన సమాచారం ఆధారంగా నేటి ప్రత్యేక కథనం. ఈ సందర్భంగా మాజీ మావోయిస్టులు నారాయణ, వెంకటేష్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగం చేసే మొకనపెల్లి లింగయ్య దుర్గమ్మ తల్లిదండ్రులకు వారు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు రెండోవ కుమారుడు నారాయణ అలియాస్ కొమురన్న 1991లో వ్యవసాయం చేస్తూ ఉండేవాడు వేధింపులు తాళలేక మావోయిస్ట్ ఉద్యమంలో చేరడం జరిగిందని అన్నారు. కొమురన్న కోసం నిత్యం పోలీసులు తమ ఇంటికి రావడం వివరాలు అడగటం అలాంటి భయానక వాతావరణంలో తమ కుటుంబం తీవ్ర మనోవేదనకు గురైందన్నారు. ఈ క్రమంలోనే నారాయణ రెండో సోదరుడు వెంకటేష్ తండ్రి ఉద్యోగం చేస్తూ భూపాలపల్లిలో ఉండటం పలు మార్లు పోలీసులు అరెస్ట్ కావడం జరిగిందని ఆసిఫాబాద్ జైలు నుండి విడుదలైన అనంతరం 1998లో వెంకటేష్ ఉద్యమ బాట పట్టడం జరిగిందన్నారు.నారాయణ ఉద్యమంలో ఉన్న సమయంలో సహచర మావోయిస్ట్‌ను వివాహం చేసుకున్నట్లు తెలిపారు. అప్పటికే సింగరేణిలో జరిగిన పరుగు పందెంలో కొలువు సాధించి గోలేటిలో విధులు నిర్వహిస్తున్న నారాయణ పెద్దన్న రాజనర్సు ఎన్కౌంటర్‌లో మృతి చెందారని తనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు.చిన్న తమ్ముడు దుర్గయ్యను సైతం పోలీసులు నిత్యం అరెస్ట్ చేయడం జైల్లో పెట్టడం ఆనవాయితీగా మారిందని అలా ఒకసందర్భంలో మూడేళ్ల పాటు దుర్గయ్య జైల్లో ఉన్నారని తెలిపారు. తమ్ముడిని విడిపించాలని, ఎన్కౌంటర్‌లో మృతి చెందిన రాజనర్సు పిల్లలను చదివించాలని మావోయిస్టు జిల్లా కమిటీకి తెలిపినట్లు రోజులు, నెలలు, సంవత్సరాలు గడిచిన అటు నుంచి స్పందన లేకుండా పోయిందని తెలిపారు. అదే సమయంలో దండకారణ్యంలో ఉన్న కటకం సుదర్శన్ వద్ద రక్షణ విభాగంలో ఉన్న నారాయణ వెనుదిరిగి వచ్చి తను లొంగిపోతాను అని మావోయిస్ట్ నాయకులకు తెలిపినట్లు నారాయణ వెంట అయిన జీవిత భాగస్వామి, సోదరుడు వెంకటేష్ ముగ్గురు కలిసి అప్పటి ఎస్పై ప్రస్తుత ఎ.సి.పి రఘునందన్ రావు ఎదుట లొంగిపోయినట్లు తెలిపారు. నాడు పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెద్దగాలేదని తనని చంపుతారేమో అని అనుకున్నట్లు మరనాడు తెల్లవారుజామున ముగ్గురిని హైదరాబాద్ డీజీపీ హెచ్‌జె దొరా వద్దకు తీసుకువెళ్లినట్లు అప్పటికే హైదరాబాద్‌లో సుమారు నలభై మందికిపైగా మావోయిస్టులు లొంగిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. లొంగిపోయిన వారిని వారివారి ప్రాంతాలకు పంపినట్లు నారాయణను తొమ్మిది రోజుల పాటు వారి



ఆధీనంలో పెట్టుకున్నట్లు తనను ఎవ్వరు ఇబ్బంది పెట్టలేదని తనకు 150000, తన భార్యకు 50000 రూపాయలు చెక్కు, మంచిర్యాల జిల్లా కేంద్రంలో రెండు గుంటల నివాస స్థలం, ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ప్రభుత్వం నుండి పేపర్లు రూపంలో ఇచ్చినట్లు తెలిపారు. తన అన్న వెంకటేష్‌కు తిరిగి సింగరేణి ఉద్యోగం ఇచ్చేందుకు అప్పటి ఎస్పీ మహేష్ భగవత్, బెల్లంపల్లి ఎ.సి.పి విజయ్ కుమార్, సి.ఐ నరేందర్ ప్రత్యేక చొరవ తీసుకుని సింగరేణి సంస్థకు అధికారిక లేఖలు ఇచ్చినట్లు తెలిపారు.

రెవెన్యూ శాఖ తప్పి దం వల్ల నేటికి భూములు పొందలేదని, తన అన్నకు సింగ రేణి ఉద్యోగం రాలేదని ఇంటికి తాళం కూడా లేని రెండు గదుల గృహంలో నివాసం ఉంటున్నట్లు, కంటి చూపు సమ స్యతో నేడు పేదరికంతో వెంకటేశ్, నారాయణ సోదరులు కంటతడి పెట్టారు. పోలీస్ శాఖలో పూర్వం ఉన్న పరిస్థితి నేడు లేదని స్పష్టంగా చెబుతూ అనేక మార్పులు వచ్చాయని నేడు బాధితులకు భరోసా భద్రత అందించడంలో పోలీస్ శాఖ ప్రజల నమ్మకం గెలుచుకుందని అన్నారు. తెలిసి తెలియక తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ బాట పట్టారు సోదరులు అని వారందరు వనం విడి జనంలోకి తిరిగి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించడం గొప్ప విషయం అని ఆది మానవీయకోణంలో చూసిన మానవ త్వం ఉన్న గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. అడవిలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలని రక్తపాతంతో ఏమి సాధించలేమని భారత్ రాజ్యాంగం ద్వారా మార్పు సాధ్యం అని అన్నారు. మాజీ పీపుల్స్ వార్ సభ్యుడు మందకృష్ణ తుపాకీ విడి రాజ్యాంగం ద్వారా ప్రజల హృదయాలను గెలుచుకోవడం జరిగిందని సమాజంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టి విద్య, వైద్యం, రాజకీయాల్లో మందకృష్ణ మార్పు తెచ్చారని వనం విడి జనజీవన స్రవంతిలోకి మావోయిస్టులు రావాలని కోరుతున్నారు నారాయణ, వెంకటేష్ కుటుంబ సభ్యులు...

# బిజెపిలో చేరిన నటి ఆమని

మొదటిపేజీ తరువాయి..

మోదీ నాయకత్వంలో భారతదేశంప్రపంచవ్యాప్తంగా గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. భారతీయురాలిగా గర్వపడేలా చేసిన ఆయన అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నాను అని ఆమని తెలిపారు. మోదీ ప్రభుత్వం సనాతన ధర్మ పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని ఆమె పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా కేవలం సామాన్య ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు స్పష్టం చేశారు. 1992లో 'జంబలకిడిపంబ' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఆమని, ఆ తర్వాత తెలుగు చిత్ర సీమలో అగ్ర నటిగా ఎదిగారు.'శుభలగ్నం', 'మావిచిగురు', 'శుభ సంకల్పం' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఈ నటి 'మిస్టర్ పెళ్లాం' చిత్రంలో ఆమె నటనకు గాను ప్రతిష్టాత్మక నంది అవార్డు లభించింది.

# ప్రభాకర్‌రావు పలికేనా?

మొదటిపేజీ తరువాయి..

సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో శుక్రవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో కేసు పురో గతి, విచారణ విధానం, సాంకేతిక అం శాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశర చేసినట్లు తెలు స్తోంది. ఈ మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచా రణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేం దుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటా యించారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారంగా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తున్నారు.

# పంచాయితీ ఫలితాల్లో రేవంత్ డంగ్

మొదటిపేజీ తరువాయి..

భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. మాకే నిధులు ఇవ్వడం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే డైరెక్ట్‌గా చెప్పిండని గుర్తుచేశారు. నిధులు ఇవ్వాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే వరల్డ్ బ్యాంకుకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండ దని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డ్‌లు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో అన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు.

# బాపొచ్చిండు!

మొదటిపేజీ తరువాయి..

కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది.

# ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి

మొదటిపేజీ తరువాయి..

పెరుగుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కిచెన్ గార్డెన్స్‌కు రూ.5లక్షలు సాయం అందిస్తామన్నారు చంద్రబాబు. వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ ఉండకూడదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. 'నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదు' అని తేల్చి చెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు. అనకాపల్లి పరిశ్రమల హబ్‌గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జిల్లాలో మొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ ను 90 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ కోసం ఆనంద్ మహేంద్ర ట్వీట్ చేశారని పేర్కొన్నారు. అనకాపల్లిలో ఆర్గానిక్ బెల్లం చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ముందుకెళ్లాలని సూచించారు. రెండు నెలల్లో పోలవరం నీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సిలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు.

# సీఎం రేవంత్‌రెడ్డిపై మూడు కేసులు!

మొదటిపేజీ తరువాయి..

జడ్జి ముందు రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ దశ పూర్తయిన నేపథ్యంలో తదుపరి విచారణ లేదా తీర్పు కోసం కోర్టు తేదీ నిర్ణయించనుంది. సీఎం హాజరుతో కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మీడియా, సామాన్యులను కోర్టు హాల్ సమీపంలోకి అనుమతించలేదు. కాంగ్రెస్ నేతలు ఈ కేసులను రాజకీయ కుట్రతో మోపినవని విమర్శిస్తున్నారు.

# ఉప రాష్ట్రపతి వచ్చారు!

మొదటిపేజీ తరువాయి..

సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క రాష్ట్రపతి ముర్ముకి ఘనస్వాగతం పలికారు. బ్రహ్మ కుమారిస్ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కాగా, రెండ్రోజుల పర్యటన సందర్భంగా నేడు హైదరాబాద్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతి.. నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లనున్నారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సెషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. అనంతరం రాజ్‌భవన్‌కి వెళ్లి రాత్రికి అక్కడే బస చేయనున్నారు. ఆదివారం ఉదయం శ్రీ రామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించే వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరవుతారు.

# 16 మంది ఎమ్మెల్యేలపై పంచాయితీ!

మొదటిపేజీ తరువాయి..

స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త
మన కోసం మన వార్త

03

ఆదివారం
21.12.2025


# నాంపల్లి కోర్టుకు హాజరైన - సీఎం రేవంత్

**హైదరాబాద్,డిసెంబర్20 నీలగిరివార్త**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాంపల్లి ప్రజాప్రతినిధుల స్పెషల్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ, తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసుల విచారణకు ఆయన హాజరు కావడం విశేషం. మూడు కేసులు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు లేదా రాజకీయ కార్యక్రమాల సందర్భంలో నమోదయినవి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. కోర్టులో జడ్జి ముందు రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ పక్రియ పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ దశ పూర్తయిన నేపథ్యంలో తదుపరి విచారణ లేదా తీర్పు కోసం కోర్టు తేదీ నిర్ణయించనుంది. సీఎం హాజరుతో కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.




# మేడారం జాతర

- ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీకగాసమ్మక్క,సారలమ్మ వనదేవతలజాతర- ఆదివాసీ సంస్కృతికి అద్దం పట్టనున్న మేడారం జాతర- రూ.250 కోట్లప్రభుత్వ నిధులతో శాశ్వతపనులు వసతిసౌకర్యాలు - జనవరి28 నుంచి 31తేదీ వరకుకొనసాగనున్న మహా జాతర- పోరాటానికిప్రతీకగాప్రజలజి- తరపున నిలబడిన సమ్మక్కసారలమ్మలు - స్థానికగిరిజనఆవాసాలకేపరిమితమై,ఇప్పుడు మహా జాతరగామేడారం - సమ్మక్క,సారలమ్మ,జంపన్న,పగిడిద్దరాజు,గోవిందరాజులుప్రధానదేవతలు - అడవిలోపులులమధ్య - కోయదొరలకు దొరికిన శిశువు కుసమ్మక్కతల్లి- సమ్మక్కపెద్దకుమార్తె కన్నెపల్లిలో కాలువుదీరిన సారలమ్మతలి - సమ్మక్కకుమారుడుకోయసైన్యానికి సేనాని. యుద్ధంలో బలైనజంపన్న- సమ్మక్కభర్త,మేడారంపరగణాకురాజు పగిడిగిద్ద రాజు - జాతరపూజారులుగాఆవంశాలకు చెందినవారు జాతరలోవడ్డెలు

**చెన్నూరిఅన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి చెట్టూ,పుట్టా కదిలిస్తేచాలు!కథలెన్నోవినిపిస్తాయి చారిత్రాత్మక గాథల్ని వినిగానీ పొమ్మంటాయి కథల్నీ,గాథల్ని వినకుండా కదలనీయమంటాయి.అలాంటి కమనీయభక్తి పారవశ్యంలో తేలియాడ జేసే క్షేత్రమే మేడారం.ప్రస్తుతం సమ్మక్కసారలమ్మ జాతరకుముస్తాబవుతున్ననేపథ్యంలోవరంగల్ జిల్లా లోని తాడ్వాయిమండలం మేడార ంసమ్మక్కసారలమ్మల జాతర చారిత్రాత్మక విషయాల్ని ఇప్పుడు తెలుసుకొందాం! మేడారం సమ్మక్కసారలమ్మలు పోరాటస్ఫూరికి, చైతన్యానికి, ఆధిపత్యానికి, వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన ధీరవనితలుగా గుర్తింపు పొందారు. అణచివేతను సహించని ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆదివాసీలగుండెల్లో వనదేవతలుగా స్థిరపడ్డారు. ఇక్కడ విగ్రహారాదన లేకపోవడంజాతరలో అత్యంత ప్రత్యేకాంశం, సమక్క,సారలమ్మ, జంపన్న, పగిడిద్దరాజు, గోవిం దరాజుల గద్దెలు మాత్రమే ఉంటాయి.జనవరి 28 నుంచి తెలంగాణపల్లెలు మేడారానికి బండ్లు కట్టుకుంటాయి. నాలుగురోజుల పాటు మేడారం అడవులు శిగాలూగుతాయి. లక్షల మంది ఒక్క చోట చేరి తమ ఆత్మబంధువులైనా ఆదివాసీ ధీర వనితలను స్మరించుకుంటారు. మేడారం జాతర నేపథ్యంలో దాని చరిత్రపై సమగ్ర కథనమే ఇది.మేడారం సమ్మక్క-సారలమ్మలు పోరాట స్ఫూరికి, చైతన్యానికి, ఆధిపత్యానికి, వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన ధీర వనితలుగా గుర్తింపు పొందారు. అణచివేతను సహించని ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆదివాసీలగుండెల్లో వనదేవతలుగా స్థిరపడ్డారు.ఇక్కడ విగ్రహారాదన లేకపోవడం జాతరలో అత్యంత ప్రత్యేకాంశం, సమక్క,సారలమ్మ, జంపన్న, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు మాత్రమేఉంటాయి.గద్దెలవద్దనే ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో పూజలు నిర్వహిస్తారు. ఆదివాసీ సమ్మక్క సారలమ్మలకు చెందిన వంశస్తులు పూజారుగా కొనసాగడం మరో ప్రత్యేకత. తెలంగాణ సమాజంలో, సాంస్కృతిక పునరుజ్జీవనంలో ఈ మహా జాతర ఆదివాసీ గిరిజన సామాజిక జీవన సంస్కృతికి ప్రతిబింబంగా నిలుస్తుంది. ఆదివాసీ ప్రజా కళలకు,ఆచారవ్యవహారాల కు,నమ్మకాలకు సంబంధించి సంస్కృతుల మాధ్యమంగా ప్రపంచానికి చాటి చెప్పుతోంది. అడవుల్లోని ఆదివాసీ సంస్కృతిని తెలిపే మేడారం జాతరలో బలమైన సాంస్కృతిక వాతావరణమే కన్పిస్తుంది. ఈ కోవలోనే తెలంగాణ ప్రజల సృజనాత్మక జీవనోత్సవాన్ని దర్శింపజేసే మేడారం జాతర, ఆదివాసీ సంస్కృతిమూలాలపై కాలానుగుణమైన మార్పులకుతోడు, రకరకాలుసాగుతున్నదాడినితట్టుకొని తమదైన ఆత్మగౌరవ ప్రతీకను చాటిచెబుతోంది. విశ్వాసానికి నమ్మకానికి సంబంధించిన వరంగల్ జిల్లాలోని మేడారం జాతర ఆదివాసీల విశ్వాసం, ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తున్నది.ఈ జాతరలో సాంస్కృతిక పునరుజ్జీవన చైతన్యం కనిపిస్తుంది. 1996 నుంచి రాష్ట్ర పండుగగా మేడారం జాతరసాగుతోంది.ప్రతి రెండేళ్లకోసారి వరంగల్ జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే సమ్మక్క సాలరమ్మల జాతర ఆదివాసీ గిరిజనుల ఆత్మగౌరవ పతాకగా నిలిచింది. మేడారం అనే చిన్న కుగ్రామంలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు ఎంతో విశిష్టత ఉంది. ఆదివాసీ గిరిజనుల శౌర్యానికి, సాంప్రదాయాలకు, కట్టుబాట్లకు నిదర్శనంగా గిరిజనుల ఆత్మ గౌరవానికి ప్రతీకలుగా సమ్మక్క, సారలమ్మలు చరిత్రలో నిలిచిపోయారు. స్థల, జానపదుల పురాణం, చారిత్రక అంశాల ప్రకారం రకరకాల కథలు ప్రచారంలో ఉన్నప్పటికీ కాకతీయులకు వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందారనే అంశం మాత్రం అందరూ అంగీకరించే అంశంగా నిలిచింది. కాకతీయుల కాలంలో 800 ఏళ్ల క్రితం కరువు కాటకాలతో అల్లాడుతున్న ప్రజల నుండి కప్పం వసూలు చేయడాన్ని వ్యతిరేకించి మేడారం పరగణాకు రాజుగా ఉన్న పగిడిద్దరాజు కాకతీయ సేనాని యుగంధరుని సైన్యంతో యుద్ధానికి సిద్ధపడుతాడు. ఈ యుద్ధంలో సమ్మక్క భర్త పగిడిద్దరాజు, కుమారుడు, సేనానీ జంపన్నలు హెూరాహెూరీ పోరు చేసి వీరమరణం పొందుతారు. సంపెంగవాగులో పడి మృతి చెందినందున ఆ వాగు అప్పటి నుంచి జంపన్నవాగుగా పేరొందినట్లు చెబుతారు. అనంతరంయుద్ధరంగంలోకి దిగిన సమ్మక్క,సారలమ్మలు శత్రుసైన్యాలను చీల్చిచెండారు.ఈ యుద్ధంలోతీవ్రంగా గాయపడిన సమ్మక్కగుర్రంపై చిలుకలగుట్టవైపు వెళ్ళి అదృశ్యమైనట్లు ఆదివాసీలవిశ్వాసం, సమ్మక్కరాక కోసం ఎదురుచూసిన గిరిజనులు చిలుకలగుట్టకువెళ్ళి వెదికినాఫలితంకన్పించదు.గుట్టమీద ఉన్న నెమిలినార చెట్టు సమీపంలో కుంకుమ భరిణ కన్పిస్తుంది.ఈ లంక కుంకుమ భరిణనే సమ్మక్కకు ప్రతిరూపంగా అదివాసీలు భావిస్తున్నారు. మాఘ శుద్ధ పౌర్ణమి రోజున జాతర జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. చిలుకలగట్టు నుంచి సమ్మక్కను (కుంకుమ భరిణ) ను ఆచార, సంప్రదాయాలతో వడ్డెలు (పూజారులు) తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్టిస్తారు. దీనికి ముందే సారలమ్మను కన్నెపల్లి నుంచి తీసు కొన్నిమేడారంలోనిగద్దెలపై ప్రతిష్టిస్తారు

## జనవరి 28 నుంచి 31 తేదీ వరకు కొనసాగనున్న జాతర

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా పేరొందిన మేడారం మహా జాతర తేదీలను పూజారుల సంఘం కొద్దిరోజుల క్రితం ప్రకటించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వచ్చే ఏడాది 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగనుంది. 28న సాయంత్రం 6గంటలకు సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజులకు గద్దెలకు చేరుకుంటారు. 29న సాయంత్రం 6గంటలకు సమ్మక్క తల్లి చిలకలగుట్ట నుంచి గద్దెలకు చేరుకుంటారు. 30న భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని, 31న సాయంత్రం 6 గంటల సమయంలో తిరిగి సమ్మక్క,సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజుల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ ఏడాది దాదాపు రూ. 250 కోట్ల నిధులతో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టారు.

## పోరాటానికిప్రతీకగా ప్రజల తరపున నిలబడినసమ్మక్క సారలమ్మలు

పోరాటానికి ప్రతీకగా మారారుప్రజలు తరపున నిలబడిన సమ్మక్కసారలమ్మలు ఈ ప్రాంతంలోపోరాటతత్వానికికారణమయ్యారుకరువుకాటకాల సమయం లో కప్పం ఎందుకు కట్టాలని ఎదురు తిరిగి కాకతీయుల సైన్యంతో పోరాడి నేలకొరిగారు. సమ్మక్క, ఆమె కూతురు సారలమ్మలతో పాటు సమ్మక్క భర్త, కుమారుడు సైతం కాకతీయులతో హెూరాహెూరి పోరాడి ప్రజల కోసం ప్రాణాలిచ్చారు. నాటి నుండే ఈ ప్రాంత ప్రజలకు పోరాట వారసత్వం అలనడినట్లు స్పష్టమవుతోంది. నాటి రాచరికపు పెత్తనం నుండి నేటి అప్రజాస్వామిక విధానాలను ఎదురించడం లోనూ ఈ ప్రాంతంలో ధిక్కార స్వభావమే కనిపిస్తుంది. తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న కార్యక్రమాలకు ధిక్కార స్వరంగా సమ్మక్క, సారమ్మలు నిలిచిపోయారు 'నిజాం నిరంకుశ పాలనపై జమిందారుల, దేశ్‌ముఖ్‌ల దౌర్జన్యాలు,అరాచకాలపై సాగిన సాయుధ పోరాటం, డెబ్బైవ దశకం నుండి దొరలకు,భూస్వాములకు వ్యతిరేకంగా వెల్లువెత్తిన నక్సల్బరీ ఉద్యమాలు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలోనూ సమ్మక్క సారలమ్మల పోరాట స్ఫూర్తి కనిపిస్తుంది. నాటి నుండి నేటి వరకు వరంగల్ జిల్లా లోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నోళ్లలో నిరంతరం సమ్మక్క సారలమ్మల పేర్ల, వారి పోరాటపటిమ గురించి మాట్లాడని,వాళ్ల త్యాగ నిరతిని తలుచుకోని వారే లేరంటే అతిశయోక్తి కాదు. అంతటి స్ఫూర్తి వంతమైన మేడారం జాతర నేడు తెలంగాణ ప్రజల జీవితంలో భాగమైంది.గిరిజన సాంప్రదాయాలను క్రమంగా కబలిస్తున్న ప్రస్తుత తరుణంలో సమ్మక్క సారలమ్మపై ఏ మాత్రం భక్తి విశ్వాసాలు సన్నగిల్ల లేదు. గిరిపుత్రుల్లో ఉండే పట్టుదల, నమ్మకం, నిజాయితీలకు ఈ జాతరే ప్రత్యక్ష సాక్షి, నాగరిక ప్రపంచానికి దూరంగా ప్రకృతి అందచందాలతో అలరారే కీకారణ్యం మాఘశుద్ధ పౌర్ణమి వచ్చిందంటే జనారణ్యంగా మారుతుంది. మేడారం ప్రధాన జాతరతోపాటుగా తెలంగాణ జిల్లాలో అనేక చోట్ల జాతరలు జరుగుతాయి. జిల్లాలోని అగ్రహంపహాడ్, వెంకటాపురం మండలంలో, స్టేషన్ ఘన్పూర్ తదితర ప్రాంతాల్లో జాతరలు నిర్వహించుకుంటున్నారు.

## స్థానిక గిరిజనఆవాసాలకే పరిమితమై,ఇప్పుడు మహాజాతరగామేడారం

ఒకప్పుడు దట్టమైన కీకారణ్యంలో ఏలాంటి సౌకర్యాలు, రవాణా మార్గాలు లేని స్థితిలో మేడారం జాతర ప్రారంభమైంది. మేడారం, చిలుకలగుట్ట, స్థానిక గిరిజన ఆవాసాలకే పరిమితమైన జాతర ఇప్పుడు కోటిన్నర మందికిపైగా వచ్చే ప్రపంచ ప్రఖ్యాత గిరిజన మహాజాతరగా రూపాంతరం చెందింది. ప్రతి రెండేళ్ల కోసారి. మేడారం జాతరలో లక్షల మంది సమ్మక్క సారలమ్మలను దర్శించుకునే సాంప్రదాయాన్ని బహుళ ప్రాచుర్యం పొందింది. 1980 దశకం నుంచి వేగంగా మార్పులొచ్చాయి. 1990 నుంచి పూర్తిగా పరిస్థితి మారిపోయి జాతర నాలుగు రోజులు మేదారం అటవీప్రాంతం జనారణ్యం గా మారిపోతోంది. మహానగరంగా రూపు సంతరించుకుంటోంది. ప్రస్తుత తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, చత్తీస్గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా తదితర రాష్ట్రాల నుంచి గిరిజనులతో పాటు, ఇతరులు లక్షలాది జనం రాక పెరిగింది. ప్రస్తుతం కోటిన్నర మందికి పైగా జనం హాజరయ్యే మహాజాతరగా మారిపోయింది.

## సమ్మక్క,సారలమ్మ,జంపన్న,పగిడిద్దరాజు,గోవిందరాజులు ప్రధాన దేవతలు

సమ్మక్క, సారలమ్మ, జంపన్న, పగిడిద్దరాజు, గోవిందరాజులు ఈ జాతర ప్రధానమైన దేవదేవతలుగా ఉన్నారు. మహాజాతరలో వీరోచిత వ్యక్తులుగా నిలిచారు. వడ్డెలు, సమ్మక్క, సారలమ్మ, చిలుకలగుట్ట, కన్నెపల్లి, జంపన్నవాగు, కొండాయి, పూనుగొండ్ల ప్రజల నోళ్ళల్లో విన్పించే ప్రాంతాలు. వీటికి ప్రత్యేకతలున్నాయి. వనదేవతలకు సంబంధించిన గాథలు ఇలా ఉన్నాయి.

## అడవిలోపులులమధ్య కోయదొరలకు దొరికిన శిశువుకుసమ్మక్కతల్లి

గోదావరి నదీతీరాన ఉన్న దట్టమైన అటవీప్రాంతం ఆ ఆదివాసీల నెలవు. సమ్మక్క మాఘశుద్ధ పౌర్ణమి రోజున అడవిలో పులుల మధ్య కోయదొరలకు దొరికిన శిశువుకు సమ్మక్కగా పేరు పెట్టి అల్లారుముద్దుగా పెంచి పెద్దచేశారు. కరింనగరు అటవీప్రాంతాన్ని ఏలుతున్న పగిడిద్దరాజుతో సమ్మక్కకు వివాహం చేశారు. కాకతీయులపై పోరాడి వీరమరణం పొంది ఆదివాసీల ఇలవేల్పుగా మారింది.

## సమ్మక్క పెద్దకుమార్తె కన్నెపల్లిలో కాలువుదీరిన సారలమ్మతల్లి

సమ్మక్క పెద్ద కుమార్తె సారలమ్మ కన్నెపల్లిలో కాలువుదీరింది. మేడారానికి సమీపంలోని జంపన్నవాగు ఒడ్డున ఈ గ్రామం ఉంటుంది. సారలమ్మ ధైర్యసాహసాల తో పెరిగి కాకతీయులతో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందారు. కన్నెపల్లి నుంచి సారలమ్మ తీసుకరావడంతో జాతర ప్రారంభమవుతోంది.

## సమ్మక్క కుమారుడు కోయసైన్యానికి సేనాని. యుద్ధంలోబలైనజంపన్న

సమ్మక్క కుమారుడు కోయసైన్యానికి సేనాని యుద్ధంలో కాకతీయుల కత్తివేటుకు బలై సంపెంగవాగులో వీరమరణం పొందాడు. ఈయన పేరుతోనే జంపన్నవాగు జనం నోళ్ళల్లో నానుతోంది.

## సమ్మక్కభర్త,మేడారం పరగణాకు రాజు పగిడిద్ద రాజు

పగిడిద్దరాజు సమ్మక్క భర్త, మేడారం పరగణాకు రాజు. పేదలు, ఆదివాసీలపాలిట దైవంగా పేరొందారు. కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుని సేనలను ఎదురించే క్రమంలో వీరమరణం పొందారు. కొత్తగూడ మండలం పూనుగొండ్ల నుంచి ఆయన వంశీకులు జాతర సందర్భంగా మేడారం జాతర గద్దెపైకి తీసుకొస్తారు గోవిందరాజులు,సారలమ్మ నాగులమ్మ, జంపన్నలకు పినతండ్రి గోవిందరాజులు, సోదరుడు పగిడిద్దరాజుతో కలిసి కాకతీయ సేనలను ఎదురొడ్డి పోరాడారు. ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి ఆయన వంశీకులు జాతర సందర్భంగా మేడారం తీసుకొచ్చి గద్దెలపై ప్రతిష్టిస్తారు.

## జాతరపూజారులుగాఆయావంశాలకు చెందినవారు జాతరలోవడ్డెలు

మేడారం జాతర పూజారులుగా ఆయా వంశాలకు చెందిన వారు వడ్డెలుగా ఉన్నారు. సమ్మక్కను విశేషం. తమ ఇంటికొడలిగా భావించే చందా వంశీయులు చెందినవారే సమ్మక్కపూజారులు, వీరి వంశస్థులు మొదటిసారి జాతర నిర్వహించారు. జాతరలో చందవంశీయులకు ప్రధాన పాత్ర ఉంది, నమ్మక్క పూజారులుగా సిద్ధబోయిన, చందా, కొక్కెర వంశీయులు ఐదుగురు పూజారులుగా ఉన్నారు. సారలమ్మకు కాక, కోరం వంశానికి చెందిన ఆరుగురు పూజారుగా ఉన్నారు. పగిడిద్దరాజుకు తెనక, గోవిందరాజులుకు దబ్బగట్ల వంశీకులు పూజారుగా ఉన్నారు. దేవతలను గద్దెలపైకి తీసుకొచ్చే ఆదివాసీ పూజారులను వడ్డెలు అంటారు. చిలుకలగుట్టపై నుంచి సమ్మక్కను, కన్నెపల్లి నుంచి సారలమ్మను పూజలు చేసి ఈ వడ్డెలు వనదేవతలను తోడ్కొని వస్తారు. సమ్మక్కను తీసుకొచ్చేవారిని పెద్దవడ్డెలుగా, సారలమ్మను తీసుకొచ్చేవారిని చినవడ్డెలుగా పిలుస్తారు.

## ఆదివాసిసంస్కృతికినిదర్శనం.గ్రామీణ జీవితాల్లోజాతరల ప్రధానపాత్ర

ఆదివాసి సంస్కృతికి నిదర్శనం గ్రామీణ ఆదివాసి జీవితాలలో జాతరలు ప్రధాన పాత్ర పోషిస్తాయనడానికి మేడారం నిదర్శనం. వీరవనితలు దేవతలుగా మారిన విశ్వాసాలు, నమ్మకాలు కలిగి ఉండటం మేడారం జాతర ద్వారా మన ఆచరణలను, సాంప్రదాయాలను తెలియచేస్తాయి. గిరిజనల ఆచార వ్యవహారాలు, పూజా విధానాలు, దేవతల రూపాలు, పేర్లు మాత్రమే కాక అనేక అంశాలు వాటి సంస్కృతికి అద్దం పడుతాయి. ముఖ్యంగా మేడారం జాతరలో పూనకాలు (శివసత్తులు), ఎదురుకోలు (ఎదురు కోళ్లు), నిలువెత్తు బంగారం (బెల్లం) తూకాలు, కొబ్బరికాయలు, సంతానం కోసం వ్రతం, తొట్టెలు (ఊయలలు), పిట్టలు, కోడలు కట్టడం, సమ్మక్కకు కంక బియ్యం, జువ్విచెట్టు మహిమ, పవిత్ర బండారి, బని, మద్యపానం, కుల దేవతా పద్ధతి విత్తనం పండుగ, పొట్ట పండుగ (వెన్ను గట్టి పండుగ), పెద్దల పండుగ (కొత్తల పండుగ), చిక్కుడుకాయ కోత పండుగ, మండ మెలిగే పండుగ, నిప్పుపువ్వు పండుగ (కోలు కడిగే పండుగ పచ్చపండుగ లాంటి ఆధారాలు దర్శనమిస్తాయి. జనం రాక పెరిగి, సాంకేతికత పెరిగి విస్తృత ప్రచారం జరిగిన అనంతరం గడిచిన రెండు దశాబ్దాల కాలంలో మేడారం జాతరకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో గిరిజన ఆచార వ్యవహారాలు దెబ్బతింటున్నాయి. గిరిజనుల కంటే గిరిజనేతరులే అధిక సంఖ్యలో ఈ జాతరలను దర్శించుకుంటున్న నేపథ్యంలో గిరిజనుల మొక్కుబడుల తీరు మారుతున్నది. శాంతిభద్రతల పేరుతో భారీ జనసంద్రం రాకతో గిరిజనులు వాస్తవ సంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడతున్నది. మరో వైపు భారీగా తరలివచ్చే జన ప్రవాహం కారణంగా జాతరలు జరిగే గ్రామాలు అస్తవ్యస్థమైతున్నాయి.

## ప్రభుత్వనేతృత్వంలోజాతరలోవిస్తృత స్థాయిలోసౌకర్యాలు ఏర్పాటు

భక్తులకు స్నానగట్టాలు, వసతి, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, రహదారులు, విద్యుత్తు, రవాణా సౌకర్యాలతో పాటు రక్షణ అవసరాలు పెరిగిపో ప్రభుత్వాలు మేడారం జాతరపై ప్రధాన దృష్టి నిలుపసాగారు. జాతరకు ప్రముల తరలివస్తున్న కొద్ది ప్రభుత్వాలు అధిక నిధులు కేటాయించి, సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఈ ఏడాది శాశ్వత అభివృద్ధి ప్రతిపాదికన పనులు కొనసాగిస్తున్నారు. రూ. 250 కోట్లు కేటాయించారు. ఈ మేరకు పనులు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా అటవీప్రాంతం కావడంతో ఎన్ని సమస్యలు ఎదురైనా భక్తులు ఇవేమీ పట్టించుకోకుండా లక్షలాదిగా తరలిరావడం ఈ జాతర ప్రత్యేకతేకాకుండా విశేషం.

# రేపు బీఆర్ఎస్ శాసన సభాపక్షం, రాష్ట్రకార్యవర్గ సంయుక్తసమావేశం

- చాలాకాలంతర్వాతపార్టీ
- అధినేత మాజీముఖ్య మంత్రికేసీఆర్ హాజరు
- సాగునీటిహక్కుల పరిరక్షణ కోసంచేపట్టేఉద్యమంపై నేతలకుదిశానిర్దేశం
- తెలంగాణభవన్‌కుకేసీఆర్ వస్తుండటంతోబీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్తఉత్సాహం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



రాష్ట్ర సాగునీటి హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతున్నారు.రేపు మధ్యాహ్నం 2 గంటలకు కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్షం రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరగనుంది.ఈ భేటీలో ప్రధా నంగా తెలంగాణ సాగునీటి హక్కుల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన ప్రజా ఉద్య మంపై పార్టీ శ్రేణులకు ఆయన దిశాని ర్దేశం చేయనున్నారు.సమావేశం అనం తరం కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవ కాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబు తున్నా యిపాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 45 టీఎంసీల కే అంగీకరించితెలంగాణకుఅన్యాయం చేసిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది.నదుల అనుసంధానం పేరుతో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని, రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు ఈ విషయంపై మౌనంగా ఉన్నారని కేసీఆర్ ఆగ్రహంతో ఉన్నారు.ఈ అంశంలో కాంగ్రెస్, బీజేపీలను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది.మరోవైపు, పార్టీ ప్రక్షాళన, సంస్థాగత బలోపేతంపైనా కేసీఆర్ దృష్టి సారించినట్లు తెలు స్తోంది. అధినేత చాలా కాలం తర్వాత తమ తెలంగాణ భవన్‌కు వస్తుండటంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

## వరంగల్ జిల్లాలోప్రభుత్వ భూముల

# వేలం తక్షణమే నిలిపివేయాలి

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుడిమాండ్
- శనివారం సీపీఐ,సీపీఎంజిల్లా కమిటీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- ప్రభుత్వభూములరక్షణకైఉద్యమం
- రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటనారాయణ

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

వరంగల్ జిల్లాలో ప్రభుత్వ భూముల వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను కాపాడి, ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాలని కోరారు. వరంగల్ జిల్లాలో ప్రభుత్వ భూములను వేలం వేయడాన్ని నిలిపివేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో శనివారం సీపీఐ, సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూముల వేలంను నిలిపివేయాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, వాటిని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు, సంక్షేమ హాస్టల్స్ కోసం ప్రభుత్వ స్థలాలలో భవనాలను నిర్మించాలని సూచించారు.

### ప్రభుత్వభూములపరిరక్షణకైఉద్యమం

### రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటనారాయణ

రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకై ఉద్యమించాలన్నారు. అందుకు వామపక్ష పార్టీలు నడుం బిగించాలని, ప్రజాసంఘాలు, పౌర సంఘాలను కలుపుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం చుక్కయ్య అధ్యక్షత వహించగా ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్ హంసారెడ్డి,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్నా అప్పారావు, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కె. రాంచందర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, ప్రజా సంఘాల నాయకులు నేదునూరి రాజమౌళి, ఏదునూరి వెంకటరాజం, ఎన్. అశోక్ స్టాలిన్, కొట్టెపాక రవి, సీపీఎం జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, టి. ఉప్పలయ్య, కెవిపిఎస్,డివైఎఫ్ఐ నాయకులు డి. తిరుపతి,మంద సంపత్,బానూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## చదివిందిఎంబీబీఎస్ కంటి వైద్యులు గా

# ప్రచారం చేసుకుంటూ దోపిడీ

- మిర్యాలగూడలో నకిలీ డాక్టర్లకు చెక్ పెట్టిన మెడికల్ కౌన్సిల్ బృందం.
- అర్హత లేని వైద్యులు అర్హతకు మించి మందులు, పరీక్షలు
- మరికొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో పరిస్థితి మరింత ఘోరం
- ఎన్ఎంసీ ,టీఎంపీఆర్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు

చెన్నూరి అన్వేషి

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

కేవలం ఎంబీబీఎస్ పూర్తి చేసి కంటి వైద్యులమని చెప్పి అమాయకుల నుంచి లక్షల్లో దోచుకుంటున్న నకిలీ వైద్యులపై కొరడా ఝుళిపించింది తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ప్రైవేట్ కంటి ఆసుపత్రుల అక్రమాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. మిర్యాలగూడలో నకిలీ కంటి వైద్యుల బాగోతం బట్టబయలు చేశారు మెడికల్ కౌన్సిల్ అధికారులు. ఎంబీబీఎస్ మాత్రమే చదివి కంటి వైద్య నిపుణులుగా ప్రచారం చేసుకుంటున్న శ్రీ వెంకటేశ్వర కంటి ఆసుపత్రికి చెందిన డా. ఎం. భరత్ భూషన్, షాలిని కంటి ఆసుపత్రికి చెందిన డా. కె. వెంకటేశ్వర్లు లపై రైడ్స్ నిర్వహించారు. విషయం తెలిసి మరో నకిలీ వైద్యుడు, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ మునీర్ (ఫ్రెండ్స్ క్లినిక్ పరారయ్యాడు.కంటి వైద్యులు లేకుండానే ఆపరేషన్లు నిర్వహిస్తున్న ఆప్టోమెట్రీ ఆప్తాల్మాలజీ టెక్నీషియన్లపై కేసులు నమోదు చేయాలని సిఫార్సు చేశారు. హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ఉండే టెక్నీషియన్ల ద్వారా ఆసుపత్రులు నిర్వహిస్తున్న డా. శ్రీకుమార్, డా. ప్రభు చైతన్య, డా. అమర్, డా. బషీర్, డా. రామశేషయ్యలకు నోటీసులు అందజేశారు.

### అర్హత లేని వైద్యులు అర్హతకు మించి

### మందులు, పరీక్షలు

ఈ తనిఖీల్లో మొత్తం 8 కేంద్రాలను పరిశీలించగా, ఏ ఒక్క కంటి ఆసుపత్రిలో కూడా అర్హత గల కంటి వైద్య నిపుణులు లేకపోవడం గుర్తించి అధికారులు విస్తుపోయారు. డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి కంటి వైద్య నిపుణుల పేర్లతో అనుమతులు పొందినట్లు గుర్తించారు. కానీ అప్తాల్మాలజీ, ఆప్టోమెట్రీ టెక్నీషి యన్లతోనే ఆసుపత్రులు నిర్వహిస్తూ, వైద్యులు లేకుండానే అర్హతకు మించి మం దులు, పరీక్షలు సూచించడం, కొన్నిచోట్ల ఆపరేషన్లు కూడా నిర్వహించడం ద్వారా ప్రజలను మోసం చేస్తున్నట్లు తేలింది. అనుమతులు పొందిన కంటి వైద్యులు మాత్రం హైదరాబాద్ , ఇతర నగరాల్లో ప్రాక్టీస్ చేస్తున్నట్లు గుర్తించారు.

### మరికొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో పరిస్థితి మరింత ఘోరం

ఎంబీబీఎస్ మాత్రమే చదివిన ఎం. భరత్ భూషన్, డా. కె. వెంకటేశ్వర్లు తాము ఎంఎస్ (ఆప్తాల్మాలజీ) చేసినట్లు తప్పుడు వివరాలు ప్రదర్శించి, కంటి వైద్య నిపుణులుగా ప్రచారం చేసుకుంటూ, వారి స్థానంలో కేవలం టెక్నీషియన్లతోనే ఆసుపత్రులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు మెడికల్ కౌన్సిల్ సభ్యులు. అలాగే కోమల మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నిర్వాహకుడు, నకిలీ వైద్యుడు ఎ. కోటేశ్వర్ రావు కూడా ప్రజారోగ్యంతో చెల గాటం ఆడుతున్నట్లు గుర్తించారు. ఎటు వంటి అర్హతలు లేకుండానే తన ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో బెడ్లు ఏర్పాటు చేసి, తమ ఇష్టానుసారంగా యాంటిబయోటిక్స్ స్టెరాయిడ్ ఇంజెక్షన్లు ఇస్తున్నట్లు తేలింది. మరో నకిలీ వైద్యుడు (ఫ్రెండ్స్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు మునీర్ తనిఖీ విషయం తెలిసి పరారైనట్లు గుర్తించారు.

### తనిఖీ నిర్వహించిన కేంద్రాలు




1. శ్రీ వెంకటేశ్వర (ఎస్ వీ) కంటి హాస్పిటల్ 2. శ్రీ మహాలక్ష్మి కంటి హాస్పిటల్
3. అన్నపూర్ణ నేత్రాలయం4. యశస్వి కంటి హాస్పిటల్5. షాలిని ఐ క్లినిక్6. రఫా విజన్ కేర్ సెంటర్7. శివ సాయి కంటి హాస్పిటల్

### ఎన్ఎంసీ ,టీఎంపీఆర్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు

అర్హతకు మించి వైద్యం నిర్వహిస్తున్న టెక్నీషియన్లు నాగేష్, వాల్కె శ్రీను, నాగరాజు, శివ కోటేశ్వర్ రావు, వెంకటేష్, వికాస్ కుమార్, నకిలీ వైద్యుడు ఆర్ఎంపీ ఎ.కోటేశ్వర్ రావు లపై ఎన్ఎంసీ ,టీఎంపీఆర్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు సభ్యులు తెలిపారు. అలాగే కంటి వైద్య నిపుణులు డా. శ్రీకుమార్, డా. ప్రభు చైతన్య, డా. బషీర్, డా. అమర్లకు కౌన్సిల్ నుండి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. నకిలీ కంటి వైద్య నిపుణులు డా.ఎం.భరత్ భూషన్,డా.వెంకటేశ్వర్లు లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, మెడికల్ ఎథిక్స్ అండ్ మాల్‌ప్రాక్టీసెస్ కమిటీ ముందు విచారణ నిర్వహించి, సంతృప్తికరమైన సమాధానం రాకపోతే అవసరమైతే వారి ఎంబీబీఎస్ డిగ్రీ లైసెన్సులను సస్పెండ్ చేస్తామని తెలిపారు. కంటి ఆసుపత్రుల అవక తవకలపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి సిఫార్సు చేస్తామని టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డా వి. నరేష్ కుమార్ చెప్పారు.

### లింగనిర్ధారణ, అక్రమగర్భస్రావాలు చేసే వారిపై కఠినచర్యలు

ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా నకిలీ వైద్యులపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని, అర్హతకు మించి వైద్యం చేయడం, ఇంజెక్షన్లు ఇవ్వడం, ఆపరేషన్లు నిర్వహించడం, లింగ నిర్ధారణ, అక్రమ గర్భస్రావాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని సభ్యులు డా. కె. రవి కుమార్, డా జె. శ్రీకాంత్ స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డా. కె. మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డా. డి. లాలయ్య కుమార్ ఆదేశాల మేరకు మిషన్ మిర్యాలగూడ ఎగైనెస్ట్ క్వాకరీ లో భాగంగా సభ్యులు డా. వి. నరేష్ కుమార్, డా. కె. రవి కుమార్, డా.జె. శ్రీకాంత్ వర్మ,విజిలెన్స్ అధికారి ఎం. రాకేష్‌ల బృందం మిర్యాలగూడ పట్టణంలోని పలు కంటిఆసుపత్రులు, నకిలీ వైద్యులు ఆర్ఎంపీ లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు..

నీలగిరివార్త

సంపాదకీయం

# గ్రామాల బలోపేతం లక్ష్యం కావాలి !

తెలంగాణ పంచాయితీ ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికలతోనే ఇంకా అయిపోలేదు. మున్ముందు మరోమారు ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు జరగాల్సి ఉంది. నిజానికి అన్నీ కలిపి ఒకే దఫాలో నిర్వహించి ఉంటే ఖర్చులు కలిసి వచ్చేవి. జమిలిగా నిర్వహించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చు. కానీ అలా జరగడం ఏ పార్టీకి ఇష్టం లేదు. అలా జరిగివుంటే ఖాజానాపై భారం తగ్గేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి వరుస ఎన్నికలు జరపడం ఇష్టం. ఎన్నికలు జరిపి పాలకవర్గాలను ఎన్నిక చేయడం ముఖ్యం కాదు. ఎన్నికల్లో తమవారిని ఎన్నుకోవడం వీరికి ముఖ్యం. ఎవరు అధికారంలో ఉన్నా ఇదే చేస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేసింది. అప్పుల్లో కూరుకు పోయిన రాష్ట్రం అప్పుల నుంచి బయటపే అవకాశాలను వదులు కుంటుందనడానికి ఇదో నిదర్శనం. ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ వల్ల అటు ప్రజలకు, ఇటు అధికారులకు కలసి వచ్చేది. కానీ ఇప్పుడు మళ్లీ మండల, జడ్పీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొత్తంగా ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉన్నా ఓటేయడానికి భారీగా తరలి వచ్చారు. దీంతో దాదాపు కొన్నిచోట్ల 90శాతం కూడా ఓటింగ్ దాటింది. ప్రజలు కూడా తెలివి మీరారు. అందరి వద్దా డబ్బులు తీసుకుని వేయాల్సిన వారికి ఓటేశారు. నిలదీస్తే ఒట్లు పెట్టుకుని పక్కకు జరిగారు. మీకూ ఓటేశామని బాసలు చేశారు. కొందరు ఓటమిని తట్టుకోలేక తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని ఊరంతా తిరిగారు. ప్రజలు మాత్రం ఎవరి వద్ద డబ్బులు తీసుకున్నా...తాము కోరుకున్న వారికే ఓటు వేసి తీర్పునిచ్చారు. అయితే అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో సహజంగానే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వారికే ఎక్కువ ఓట్లు పడ్డాయి. ఎక్కువమంది వారే గెలిచారు. రాష్ట్రంలో తాజాగా ముగిసిన మూడు దశల స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఫలితాలనే వెల్లడించాయి. ఇవి కేవలం రాజకీయ గెలుపోటముల లెక్కలుగానే చూడాలి. ఓ రకంగా చెప్పాలంటే పార్టీ, అభ్యర్థి, డబ్బులు ఈ మూడూ ఎన్నికల్లో ప్రభావితం చేశాయి. తెలంగాణ సామాన్య ప్రజాజీవన ప్రమాణంపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని చెప్పడానికి లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు పొందిన సర్పంచ్ అభ్యర్థులు సుమారు 7 వేల పంచాయతీల్లో విజయం సాధించడం ఇందుకు నిదర్శనం. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీల్లో డబ్బులు వెదజల్లారు. ఒక్కో గ్రామంలో 50లక్షల వరకు ఖర్చు పెట్టిన వారు ఉన్నారు. ఈ ప్రజా తీర్పు ఫలితాల్లోనే కాదు, ఎన్నికల పక్రియలోనూ ప్రతిబింబించింది. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగవు. అయినా జనం డబ్బులకే ఓటేశారు. ఎందుకంటే ఎప్పుడూ లేని విధంగా గ్రామాల్లో కూడా సర్పంచ్ అభ్యర్థులు సొంత మేనిఫెస్టోనే ప్రచారం చేశారు. అయితే ఓటును సద్వినియోగం చేసుకోవాలన్న ప్రజాస్వామ్య ఆకాంక్ష ప్రజల్లో కనిపించింది. పార్టీ గుర్తులు లేకుండా జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏడు వేల పంచాయతీల్లో గెలవడం కారణంగా ఇక పంచాయితీలను బలోపేతం చేయడం ద్వారా ప్రజా తీర్పును గౌరవించాలి. పంచాయితీలు ఆర్థికంగా బలపడేలా చేయాలి. ప్రజలు పార్టీ గుర్తుకు కాదు, పాలనకు ఓటు వేశారు. స్థానిక సంస్థలు అధికార విస్తరణకు కాదు, ప్రజల స్వయం పాలనకు వేదికలని గుర్తించాలి. ఇకపోతే ఎన్నికల్లో అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. అది అధికార పార్టీకి ఎప్పుడూ అనుకూలంగా ఉంటుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తోన్న ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు కూడా ఓటర్లపై ప్రభావం చూపి ఉంటాయి. . ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్... వంటివి మహిళలను ప్రభావితం చేసే పథకాలు. అందువల్ల ఈ ఎన్నికల్లో మహిళలు అత్యదికంగా ఓటేశారు. గృహజ్యోతి, ఉద్యోగ భర్తీలు వంటి ప్రచారాలు కూడా కలసి వచ్చాయి. రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్ వంటివి అన్నదాతలో కొంత ధైర్యాన్ని నింపి ఉంటాయి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటివి కూడా ప్రభావం చూపాయి. రేషన్ బియ్యం అంటే ముక్కిన బియ్యం కాకుండా కిలో రూపాయికే సన్నబియ్యం ఇవ్వడం కూడా కలసి వచ్చింది. అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటానే హెచ్చుగా ఉన్నా, సామాన్య ప్రజలకు ఇది బోధపడదు. నిజానికి నీళ్లు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్‌తో ఏర్పడ్డ తెలంగాణ మరోమారు వంచనకు గురయ్యింది. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పెరిగిన అప్పులు, పెండింగ్ ప్రాజెక్టులు... ఈ భారాన్ని నేటి ప్రభుత్వం మోస్తూనే ఉంది. అలాగని ఈ ప్రభుత్వం కూడా అప్పులు చేయకుండా మడికట్టుకుని కూర్చో లేదు. ఉచిత పథకాలను రద్దు చేస్తే ఎక్కడ ఉద్యోగం ఊడుతుందో అన్న భయంతో ఉచితాలకే పెద్దపీట వేస్తున్నారు. దీంతో అప్పుల భారం మరింత పెరుగుతూ పోతోంది. కార్యకలాపాలు సాగాలి.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పారిశ్రామిక చేనేత పరిశ్రమ సందర్శన

**నీలగిరి వార్త డిసెంబర్ 20 జిల్లా ప్రతినిధి**

గద్వాల్ జిల్లా ఉండవెల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.హేమలత ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో భాగంగా ఉండవల్లి మండలం ప్రాగటూరు గ్రామంలో గల చేనేత పరిశ్రమను సందర్శించారు.ఇందులో విద్యార్థులు చేనేత నేసే విధానం గురించి తెలుసుకోవడం జరిగింది. చేనేత నేయడం కంటే ముందుగా దారాలకు రంగుల అద్దడం డిజైన్స్ వేయడం వంటి అన్ని రకాల విషయాల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు.చేనేతకు ఉపయోగపడే వివిధ రకాల పనిముట్లు ముడి సరుకులు గురించి విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించి అక్కడ వున్న వాళ్ళను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు (అప్పరల్) ఒకేషనల్ ఉపాధ్యాయులు వి.నర్మద మరియు విజయుడు,అనిత పాల్గొనడం జరిగింది.



# మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసిన నూతన సర్పంచ్ లు

**తాండూరు,డిసెంబర్20 నీలగిరివార్త:**

తాండూరు నియోజకవర్గం లో నూతనంగా గెలుపొందిన బిఆర్ఎస్ సర్పంచ్ లు మాజీ మంత్రి కేటీఆర్ ను కలిశారు. శనివారం తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ లోని తెలంగాణా భవన్ లో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచ్ లకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.







# కెటిఆర్ ను కలిసిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్ల తిరుమలేష్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యుడు తారక రామారావును శనివారం నందినగర్ లోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకర్గ సీనియర్ నాయకుడు గుర్ల తిరుమలేష్ మర్యాదపూర్వకంగా కలిసి శబరిమల అయ్యప్ప ప్రసాదం అందజేశారు. స్థానిక సర్పంచ్ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా అభినందనలు తెలుపుతూ బి ఆర్ ఎస్ పార్టీ పునర్వైభవం కోసం పల్లె నుండి పట్టణం వరకు క్యాడర్ కష్టపడి పనిచేస్తుందని గుర్లతిరుమలేష్ ఈ సందర్భంగా కె టి ఆర్ కి తెలియజేశారు.



# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

- జాబ్ క్యాలెండర్ ఉండాల్సిందే
- లేకుంటే యువత భవిష్యత్ దెబ్బతింటుంది
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,డిసెంబర్20 నీలగిరి వార్త**

పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని.. ముందస్తు ప్రణాళికతోనే వారిలో విశ్వాసం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్తూ కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని.. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకూ ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని.. వాటిని కట్టడి చేసేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు, నైతిక శిక్షణ అవసరమని సూచించారు.

# పరిశ్రమల్లో భద్రతా విధానాల బలోపేతం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంలో సి.ఈ.పి. కృషి అభినందనీయం

## - కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో 29వ ఉచిత శిక్షణా కార్యక్రమం

**నీలగిరివార్త ప్రతినిధి**

**(టి రమేష్ )కుత్బుల్లాపూర్:**

కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో 29వ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించారు. పరిశ్రమల్లో భద్రతా విధానాల బలోపేతం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, ల్యాబొరేటరీ భద్రతా ప్రమాణాలు, ఇండస్ట్రియల్ గ్యాస్ టెస్టింగ్, ఫైర్ సేఫ్టీ, అలాగే ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లపై ఈ కార్యక్రమంలో నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లను దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలను వ్యవస్థబద్ధంగా మరియు ముందస్తుగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ బోర్డు మెంబర్ శ్రీ అశోక్ పాడిశెట్టి పాల్గొని, భద్రతను కేవలం నిబంధనల పరిమితికి కాకుండా సంస్థ సంస్కృతిలో భాగంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల భద్రత, సంస్థ ఆస్తుల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణకు మేనేజ్‌మెంట్ నాయకత్వం మరియు ఉద్యోగుల చురుకైన భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ జనరల్ సెక్రటరీ శ్రీ ఎ. సూర్య ప్రకాశ్తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీ హరి బుక్య, శ్రీ జి. జగదీశ్వరరావు, శ్రీ ఈ. తిరుపతి హాజరై పరిశ్రమలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన ఈహెచ్ఎస్ సమస్యలపై చర్చల్లో పాల్గొన్నారు. వారి పాల్గొనడం సాంకేతిక చర్చలకు మరియు పరస్పర అభిప్రాయాల మార్పిడికి మరింత విలువను చేకూర్చింది.అదేవిధంగా రీసస్టైన బిలిటీ లిమిటెడ్ సంస్థకు చెందిన వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ ఆపరేషన్స్) శ్రీ ఆర్.కె.వి. నటరాజ్, బేసిక్ ఎలిమెంట్స్ సంస్థ డైరెక్టర్ శ్రీ ప్రసాద్ నిస్తాలాతో పాటు వారి సంస్థల అంశ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని, పరిశ్రమల అనుభవాల ఆధారంగా ప్రాయోగిక అంశాలను వివరించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో 80కి పైగా కంపెనీలకు చెందిన ఈహెచ్ఎస్ మరియు పర్యావరణ నిపుణులు, ల్యాబొరేటరీ సిబ్బంది, సీనియర్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, అలాగే మరియు విభాగాల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు, పర్యావరణం మరియు సంస్థల ఆస్తుల రక్షణలో సమూహ బాధ్యత అత్యంత కీలకమని బలమైన సందేశంతో కార్యక్రమం ముగిసింది. పరిశ్రమల్లో ఈహెచ్ఎస్ ఉత్తమతను ప్రోత్సహించే విశ్వసనీయమైన, నమ్మదగిన మరియు ప్రభావవంతమైన వేదికగా కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ తన పాత్రను మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ అధ్యక్షులు తపస్ సహా మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా సి ఈ పి ప్రయాణం విజయవంతంగా కొనసాగడానికి సహకరించిన పరిశ్రమలు, ఫ్యాకల్టీలు మరియు అంశ నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, లక్ష్యాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం అవసరమని అన్నారు.



# మూత పడ్డ సూపర్ మాక్స్ కంపెనీలో విలువైన యంత్రాలు మాయం





- భారీ చోరీ జరిగినట్లు గుర్తింపు..
- ఆందోళన చెందుతున్న కార్మికులు..- జీడిమెట్ల పీఎస్.లో ఫిర్యాదు చేసిన కార్మిక నాయకులు
- విలువ రూ 50 కోట్లకి పైగా ఉంటుందని ప్రాథమిక వెల్లడి

**నీలగిరివార్త ప్రతినిధి**

**(టి రమేష్ )కుత్బుల్లాపూర్:**

జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సూపర్ మాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ లో రూ.కోట్ల విలువైన యంత్ర సామాగ్రి చోరీకి గురైందని,ఈ మేరకు కార్మికులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో కార్మికులు ఫిర్యాదు చేశారు.ఈ పరిశ్రమ మూడేళ్ల క్రితం మూతపడిందని,ప్రస్తుతం ఎన్.సి.ఎల్.టి (నేషనల్ కంపెనీస్ లా ట్రిబ్యునల్) పరిధిలో ఉంది.బ్లేడ్స్ తయారు చేసే యూనిట్ యంత్ర మిషినరీ లు మొత్తం మాయమైనట్టు కార్మికులు ఫిర్యాదులో పేర్కొన్నారు.జీడిమెట్ల సిఐ.గడ్డం మల్లేష్ ఆదేశాల మేరకు క్రైమ్ సిబ్బంది పరిశ్రమను కార్మికులతో కలిసి పరిశీలించారు. దాదాపు పది లారీల్లో పట్టే అంత యంత్రాలు మాయమైనట్టు ప్రాథమికంగా గుర్తించారు.ఈ కంపెనీలో యజమాన్యానికి కార్మికులకు మధ్య కోర్టులో వివాదం నడుస్తుంది.బకాయిలు చెల్లించాలని కార్మికులు లేబర్ కోర్టును ఆశ్రయించారు.ఈ క్రమంలో విలువైన యంత్రాలు మాయం కావడం చర్చనీయాంశంగా మారింది. కంపెనీ సెక్యూరిటీ కి తెలియకుండా యంత్రాలు బయటకు ఎలా వెళ్లాయని యూనియన్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. కాగా కార్మికులు ఇచ్చిన ఫిర్యాదును అధికారికంగా తీసుకోవడానికి తమకు అనుమతి లేదని జీడిమెట్ల సిఐ.గడ్డం మల్లేష్ తెలిపారు.ఎన్సిఎల్టి అధికారులు సోమవారం వచ్చి ఫిర్యాదు చేస్తామని తెలిపినట్టు పేర్కొన్నారు.మాయమైన యంత్రాల విలువ 50 కోట్లకు పైగా ఉంటుందని యూనియన్ జేఏసీ నాయకులు పేర్కొంటున్నారు.

# చోరీ జరిగిన సూపర్ మ్యాక్స్ కంపెనీ ని పరిశీలించిన

## - కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరివార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్:**

జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సూపర్ మ్యాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ యంత్ర సామాగ్రి చోరీకి గురైందని కార్మికులు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగావెంటనే స్పందించిన ఆయన కంపెనీకి వెళ్లి కార్మికులతో కలసిచోరీ జరిగిన యంత్ర సామగ్రి ఉండే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడిమెట్ల సిఐ గారితో మాట్లాడి దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కంపెనీ రెండున్నర ఏళ్ల క్రితం మూత పడిందని కార్మికుల రోడ్డునుబడ్డారని ప్రస్తుతం ఎన్సీఎల్టీ (నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో) పరిధిలో ఉందని అన్నారు. బ్లేడ్లు తయారు చేసే యూనిట్ మొత్తం మాయమైందని అన్నారు. ఈ కంపెనీ కార్మికులకు బకాయిలు కూడా చెల్లించలేదని అన్నారు. ఈ క్రమంలో విలువైన యంత్రాలు మాయం చేసిన వారిని వెంటనే పట్టుకుని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ప్రెసిడెంట్ గుంజ శ్రీనివాస్, కార్మికులు దయాకర్, శ్రీనివాస్, సూర్యనారాయణ, రామచంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కవిత, ఐ ఎస్ రావ్, లక్ష్మారెడ్డి, ఈశ్వరరావు, కార్మికులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు.



# కోట్ పల్లి సర్పంచ్ భర్త సంగయ్యను పరామర్శించిన రోహిత్ రెడ్డి,ఆనంద్

**తాండూరు,డిసెంబర్20 నీలగిరి వార్త:**

కోట్ పల్లి సర్పంచ్ భర్త సంగయ్యను తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ లు పరామర్శించారు. సర్పంచ్ బసమ్మ భర్త సంగయ్య స్వామి పై గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో హత్యాయత్నానికి గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసు కుని ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నీ కోరారు. అలాగే సంగయ్య స్వామి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలలో బాలింగ్ గౌతమ్ గౌడ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



హాఫీజ్ పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ క్రిస్మస్ పండుగ సందర్భంగా సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ వారి గృహ సముదాయంలో నిర్వహించిన గ్రాండ్ సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ప్రజలందరికీ శాంతి, సౌఖ్యం, ఆనందం కలగాలని కోరారు. ఈ క్రిస్మస్ పండుగ క్రైస్తవ సోదర సోదరీమణులకు యేసు క్రీస్తు వారు ఆనందాన్ని, ప్రేమ తో పాటు ఆయన ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపి కేకు కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు సుదేశ్ కుమార్, పాస్టర్ రమేష్, సీ ఐ శ్యామల వెంకటేష్ డబుల్ బెడ్ రూమ్స్ అసోసియేషన్ సభ్యులుశ్యామ్, సాగర్ , శ్రావణ్, మోజెస్, దేవరాజు , హనుమంత్, రాజు, నర్సింలు, చంద్ర, సిగయ, కుర్మయ్య,మహిళలు, డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దుష్టపాలన కొనసాగుతుంది

- ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా జీహెచ్ఎంసీలో శివారు మున్సిపాలిటీల విలీనం
- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరివార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లేఔట్ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నిజాంపేట్ జీహెచ్ఎంసీ సర్కిల్ బిఆర్ఎస్ క్రియాశీల కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుపై అనుసరించాల్సిన వ్యూహాలను దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఆదాయం పెంచుకోవడానికి శివారు మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలీనం చేస్తూ ప్రభుత్వం అనాలోచితంగా ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో నేడు దుష్ట పరిపాలన కొన సాగుతుందని ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా, అశాస్త్రీయంగా విలీనంపై ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలను తీసుకుంటూ ప్రజా కంటక ప్రభుత్వంగా పాలన నిర్వహిస్తుందన్నారు.ప్రజల్లో కాంగ్రెస్ పట్ల విసుగు, అసహ్యం పుట్టింది. దానికి నిదర్శనమే మొన్న జరిగిన గ్రామపం చాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి సుమారు నాలుగు వేల స్థానాలు ప్రజలు కట్టబెట్టారన్నారని ఈ పార్టీ ఫిరాయింపులపై ఎవరైనా ప్రశ్నిస్తే రాజ్యాంగం గురించి రాహుల్ తో మాట్లాడుకోండి అంటూ ముఖ్యమంత్రి వెకిలి నవ్వులు నవ్వు తున్నాడన్నారు.కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని నిజాంపేట్ కార్పొరేషన్ తో పాటు అన్నీ ప్రాంతాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కు తుం దన్నారు. మనం చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించేలా ప్రతీ నాయకుడు, కార్యకర్త పనిచేయా లన్నారు.



జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, ఎన్నికలెప్పుడు వచ్చిన నిజాంపేట్ పరిధిలోని నాలుగు డివిజనల్లో గులాబీ జెండా ఎగరెలా ప్రతీ నాయకుడు, కార్యకర్త సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష అని అన్నారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో పార్టీ పదవులతోపాటు అనుబంధ సంఘాల పదవులను భర్తీ చేసుకుంటూ పార్టీని తిరిగి మరింత బలోపేతం చేద్దామని అన్నారు.

ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి, బొర్రా దేవి చందు ముదిరాజ్, పెద్దిరెడ్డి సుజాత శ్రీను, కాసాని సుధాకర్, కాసాని శిరీష వీరేష్, రాఘవేంద్ర రావు, వాకాలపుడి రవి కిరణ్, బాలాజీ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో దళితుల దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి

- జనాభా దామాషా ప్రకారం 8 వార్డులు కేటాయించాలి మహా ఎంఆర్పీఎస్ డిమాండ్

నీలగిరివార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్:

రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని మహా ఎంఆర్పీఎస్ డిమాండ్ చేసింది. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గాలకు తగిన న్యాయం చేయాలని, వార్డుల డెలిమిటేషన్లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని మహా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ ప్రభుత్వాన్ని కోరారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తాజాగా చేపట్టిన డెలిమిటేషన్ ప్రకారం మొత్తం 300 వార్డులు ఏర్పాటు కాగా, అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 24 వార్డులు కేటాయించారు. అయితే గతంలోనూ, ఇప్పుడు కూడా ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్లు సరైన విధంగా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ జనాభా 20 శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. 8 రిజర్వుడ్ సీట్లు, జనరల్ స్థానాలలో లో ఒకటి దళితులకి ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు.జనాభా దామాషా ప్రకారం కనీసం 8 వార్డులను ఎస్సీకి రిజర్వ్ చేయాలని, అదేవిధంగా జనరల్ వార్డులలో ఒకటిని ఎస్సీ అభ్యర్థికి కేటాయించాలని మహా ఎంఆర్పీఎస్ డిమాండ్ చేసింది. ఇది ఎస్సీ వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు అత్యంత అవసరమని 50 దళిత సంఘాలు తీర్మానం చేశాయని పేర్కొన్నారు. భూదాల విజయభాస్కర్ మాదిగ మాట్లాడుతూ రాబోయే జి హెచ్ ఎం సి ఎలక్షన్ లో అన్ని రాజకీయ పార్టీలు మొదటి ప్రాధాన్యత దళిత ఉద్యమకారులకు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న దళిత నాయకులకు కేటాయించాలి డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు,కిషన్ రావ్ మాట్లాడుతూ రిజర్వేషన్ సాధన కోసం జోనల్ కమిషనర్, హైదరాబాద్ కమిషనర్, అధికారులు వద్దకు కమిటీ అందరితో పాటు



కలిసి మన కుత్బుల్లాపూర్ లో రిజర్వేషన్ల సాధనకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియచేశారు. జి ఎచ్ ఎం సి ఎలక్షన్ రిజర్వేషన్ సాధన సమితి జాక్ ఏర్పాటుతో ఈ లక్ష్య సాధన కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రిజర్వేషన్ సాధన సమితి (జాక్) ఏర్పాటు చేసినట్లు ముత్యపాగ నర్సింగ్ రావ్ తెలిపారు. ఎస్సీ హక్కుల కోసం అన్ని దళిత సంఘాలను, ప్రజాసంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎస్సీ వర్గాలకు న్యాయమైన రిజర్వేషన్లు అమలు చేయకపోతే, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భూదాల భాస్కర రావు,ముత్యపాగ నర్సింగ్ రావ్, బుచ్చయ్య, సిద్దయ్య, పెరుమాండ్ల గోపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య (కాక)గోపాల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పృథ్వీ, మహా ఎమ్ ఆర్ పి 2మహిళా నాయకురాలు జబల రమ్య, సుమారు 50 మంది దళిత నాయకులు పాల్గొన్నారు.

# పావని కన్స్ట్రక్షన్ ఆక్రమణలపై మమకారం ఎందుకో








నీలగిరివార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్:

బాచుపల్లి మండలం నిజాంపేట గ్రామం నందు సర్వేనెంబర్ 331 నందు పావని కన్స్ట్రక్షన్ 23 అంతస్తుల 8 వేల పైచిలుకు గజాలలో హెచ్ఎండిఏ నుంచి మాన్యువల్ అనుమతులు తీసుకోవడం, నిర్మాణంలో నందు సర్వే నెంబర్ 334లో ప్రభుత్వ భూమి 2700 గజాలు, నాలా మరియు బండ్లబాట ఆక్రమించుకొని అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేసిన గత రంగారెడ్డి జిల్లా మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ ఏడి సర్వే శ్రీనివాస్(ఏసీబీ పట్టుకున్న) తప్పుడు రిపోర్టు ఇవ్వడమే కాకుండా, చర్యలు తీసుకోకుండా ప్రస్తుత కలెక్టర్ కార్యాలయం సహకరించడం పై అసహనం వ్యక్తం చేయడమే కాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కార్యాలయంలో ఆకుల సతీష్ టీమ్ సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది.సందర్భంగా మాట్లాడుతూ సర్వేనెంబర్ 331 , నిజాంపేట్ నందు 8878 లో భారీ భవన నిర్మాణానికి(23 అంతస్తుల) హెచ్ఎండిఏ మాన్యువల్ అనుమతులు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 2022 లో అనుమతులు రావడానికి కారణం నిర్మాణ వెనుక బడా బిఆర్ఎస్ నేతలు ఉండడమే .కానీ నిర్మాణం జరుగుతున్న వాస్తవ పరిస్థితులను చూస్తే వారి సర్వే నెంబర్లు 331 దాటుకొని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 334 నందు ఆక్రమించుకొని(2700 ఎస్ యార్డ్స్) మరియు నాలా ఆక్రమణ మరియు బండ్లబాట ఆక్రమించుకొని అక్రమ అనుమతులు పొందడం జరిగింది, ఈ అక్రమ అనుమతులపై గతంలోనే మేము ఫిర్యాదు చేయగా హెచ్ఎండిఏ కొన్ని రోజులు పని ఆపేసిన మళ్లీ నిర్మాణ అనుమతులకు లైన్ క్లియర్ చేసింది. దీనికి ముఖ్యమైన కారణం గతంలో రంగారెడ్డి జిల్లా ఎడి సర్వేయర్ శ్రీనివాస్ మేడ్చల్ జిల్లాకు ఇన్చార్జిగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూమి మరియు నాలా మరియు బండ్లబాట ఆక్రమణలేదని తప్పుడు ఎ డి సర్వే రిపోర్టు ఆధారంగా నిర్మాణ పనులకి సపోర్టింగ్ గా రిపోర్ట్ తయారుచేసి ఇవ్వడం జరిగింది. తప్పుడు ఎ డి సర్వే రిపోర్ట్ ఆధారంగా ప్రస్తుతం అక్రమ నిర్మాణ పనులపై తక్షణమే పూర్తిస్థాయిలో మళ్లీ అన్ని డిపార్ట్మెంట్ లతో జాయింట్ సర్వే చేసి, ప్రభుత్వ భూమిని గుర్తించి కాపాడాలని మరియు అనుమతులకు విరుద్ధంగా ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని గత 2 సంవత్సరాలుగా నిర్మాణ పనులు జరుగుతున్న మున్సిపల్ మరియు రెవెన్యూ , ఇరిగేషన్ అధికారులు గతంలో మేము ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్నట్టుగానే కనిపిస్తుంది. ప్రస్తుతం కూడా కలెక్టర్ కార్యాలయం నుంచి పావని కన్స్ట్రక్షన్ కి అక్రమంగా సక్రమం చేసే విధంగా మేము ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా చక్కబెట్టే పనులు చేయడంపై ప్రభుత్వం మరియు హైడ్రా దృష్టి సారించాలని, పావని కన్స్ట్రక్షన్ ప్రభుత్వ భూమి ఆక్రమణ పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని మరియు సర్వే చేసి ప్రభుత్వ భూమి/నాలా /బండ్లబాట గుర్తించాలని మరియు నిర్మాణం దాదాపు 15 అంతస్తులు పూర్తయినది కావున, తక్షణమే నిర్మాణ పనులు నిలుపుదల చేయడమే కాకుండా, ప్రభుత్వ భూములో భవన నిర్మాణాన్ని కూల్చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నందున తక్షణ క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని, తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన రంగారెడ్డి జిల్లా ఎడి సర్వేయర్ శ్రీనివాస్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని %c% ప్రభుత్వ భూమి ఆక్రమణ చేసిన పావని కన్స్ట్రక్షన్ అనుమతులు రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందు, అరుణ్ రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

నీలగిరివార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్నగర్ పరిధిలోని కృషి కాలనీలో రూ.10 లక్షలతో యుడిజి పనులు, అంజిరెడ్డి బస్తీలో రూ.20 లక్షలతో మంజీరా వాటర్ పైప్లైన్ పనులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ఎస్ డి ఎఫ్ ద్వారా మంజూరైనా సందర్భంగా కృషి కాలనీ వాసులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో, అంజిరెడ్డి బస్తి సొసైటీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు బాల్లెం షామెల్, తన్నీరు శ్రీనివాస్, కండక్టర్ హరి, పి.గోపాల, మజీద్ పాషా, వెంకట్ రెడ్డి, సత్తిరెడ్డి చంద్రకాంత్, శాంతయ్య పంతులు, ప్రభాకర్, సిద్దు, లక్ష్మణ్, రాజు, నరసింహారెడ్డి, కృష్ణంరాజు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, హరికిరణ్, నాగిరెడ్డి, తులసి, గురువారెడ్డి, రాజు చారి, నాగేష్ రెడ్డి, ఆనంద్, తిరుపతి రెడ్డి, నరసింహ గౌడ్, రామ్ చందర్, చందు, కరణ్, శైలజ, అర్చన, బాలాజీ, రాహుల్, కొమురయ్య, సలోని, మల్లారెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మూడు లక్షల ఎల్వోసీ పత్రాన్ని అందజేసిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

నీలగిరివార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎస్ ఆర్ నాయక్ నగర్ కాలనీ వాసులు కె రమణమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 3,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. మూడు లక్షల రూపాయలు మంజూరి పత్రాలను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అచ్చమ్మా, విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## జిహెచ్ ఎం సి ఎస్ ఎఫ్ ఎ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శనివారంరోజు జి హెచ్ఎంసి ఎస్ఎఫ్ఎ అసోసియేషన్ చందానగర్ సర్కిల్ ఆఫీస్ వద్ద సర్వ సభ్య సమావేశంను నిర్వహించారు. పారిశుధ్య పనుల నిర్వహణ, పలు సమస్యలపై చర్చించారు. చలి విపరీతంగా పెరిగిన నగర పరిశుభ్రత కోసం ఉదయమే లేచి అంకిత భావంతో వృత్తిలో భాగంగా పని చేస్తున్న కార్మికుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చందానగర్ శాఖ అధ్యక్షులు సయ్యద్అజారుద్దీన్, గురు చరణ్, ఆంజనేయులు, సంతోష్ ,శ్యామ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## నగరంలోని 21 వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

- మంత్రి కొండా సురేఖ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బల్దియా పరిధి 21 వ డివిజన్ తిలక్ నగర్ ప్రాంతం లో బల్దియా సాధారణ నిధులు రూ.45 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్డు, డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ పుర్ ఖాన్ కాంగ్రెస్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేటలో ఘనంగా సునీత జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

- కేక్ కటింగ్ లు, అన్నదానాలు, రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

**సూర్యాపేట,నీలగిరివార్త ప్రతినిధి**

సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి, ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**అపూర్వ బదిరుల పాఠశాలలో అన్నదానం:-**

పట్టణంలోని అపూర్వ బదిరుల పాఠశాలలో గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపూర్వ బదరిల పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అర్బన్ సెక్రెటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ ముదిరెడ్డి అనిల్ రెడ్డి, నాయకులు యెల్గూరి రాంబాబు గౌడ్, దేశగాని శీనివాస్ గౌడ్, మన్నె మధు, బంటు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**కేక్ కట్ చేసిన మహిళా నాయకురాళ్లు:-**

మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత జగదీశ్ రెడ్డి జన్మదినం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల స్రవంతి శ్రీనివాస్ గౌడ్, సారంగుల కరుణశ్రీ, కల్లేపల్లి మహేశ్వరి, విజయ, పద్మ, రమ, నజ్రీన్, స్వాతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును ఉపసంహరించుకోవాలి

- జి రామ్ జి ఉపాధి బిల్లును రద్దు చేయాలి.
- సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కేంద్రంలో అధికారంలో వున్న బిజేపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన జి రామ్ జి బిల్లు వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శని వారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ కొత్త బిల్లును వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని,ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరు మార్చి జి రాంజీ పేరు పెట్టడం సమంజసం కాదన్నారు. ప్రతి కుటుంబానికి100 రోజుల పని నుండి 125 రోజులు పెంచుతున్నామని ఎన్ డి ఏ ప్రభుత్వం పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లాది మంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు అన్నారు. జి రాంజీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చటమే అన్నారు. దీనివల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు. పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేశారని, ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయం అని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చి చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని అన్నారు. తక్షణమే జీ రామ్ జీ బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, పులుసు సత్యం, వీరబోయిన రవి, మేకన బోయిన శేఖర్, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, నాయకులు మేరెడ్డి కృష్ణారెడ్డి, మేకన బోయిన సైదమ్మ, దేవర కొండ యాదగిరి, ఎలుక సోమన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# కర్ల రాజేష్ లాకప్ డెత్ ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి

- కోదాడ రూరల్ సీఐ బీసీ కనుకనే సస్పెండ్ చేశారు. మిగతా వారిపై చర్యలు ఎందుకు తీసుకోరు.....
- రెడ్డి కులస్తులు అంత కలిసి ఒక దళిత బిడ్డను పొట్టన పెట్టుకున్నారు........
- దళితుల ప్రాణాలు అంటే విలువ లేదా ఎమ్మెల్యే గారు.......
-కేసును నీరుగార్చేందుకు డీఎస్పీల కుట్ర - ఉన్నతాధికారులపైనా చర్యలకు డిమాండ్...
- మాజీ ఎమ్మెల్యే మౌనం వెనుక మర్మమేమిటి.....
- శాఖాపరమైన చర్యల్లో వివక్ష వద్దు.. ఎస్ఐ సురేష్ రెడ్డిపై వేటు వేయాల్సిందే!...
- శాంతియుత పోరాటం ముగిసింది.. ఇక రోడ్డెక్కి తేల్చుకుంటాం.....
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ......
- దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి తో పాటు సంబంధిత అధికారులు అందరిపై చట్టపరంగా, శాఖపరమైన చర్యలు తీసుకోవడమే తమ ప్రధానమైన డిమాండ్ అని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**డిసెంబర్ 20**

మునగాల:శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిలుకూరు ఎస్సై రెడ్డి కమ్యూనిటీ కావడం వాళ్ళనే కేవలం ఎస్ పి ఆఫీస్ కు అటాచ్ చేసి బీసీ అయినటువంటి రూరల్ సీఐపై సస్పెండ్ వేటు వేశారని అన్నారు. రాజేష్ కేసులో తము కులాలకు,మతాలకు అతీతంగా డీజీపీకి, ఎస్సీ కమిషన్ కు కేసులో తమ వాళ్ళు ఉన్న చర్యలు తీసుకోమని ఫిర్యాదు చేసామని తెలిపారు. ఎస్కార్ట్ వచ్చిన వారిపై కేసును నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించిన డీఎస్పీ,ఎస్పీపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ ఆసుపత్రిలో ఎవరూ లేనట్టుగా రెడ్డి కమ్యూనిటీకి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి పోస్టుమార్టం ఎందుకు చేశారు. అదే రోజు రాత్రి చిలుకూరు ఎస్సై పై పోస్టుమార్టం చేసిన డాక్టర్ ను ఎందుకు కలిశారు. పోస్టు మార్టం వీడియోను చిత్రీకరించేందుకు హైదరాబాద్ నగరంలో ఎవరూ లేనట్టుగా కోదాడ పట్టణంలోని మయూరి స్టూడియో రామకృష్ణారెడ్డి ని పిలిపించి ఎందుకు వీడియో తీయించారు.రెడ్డి కులస్తులు అంతా కలిసి ఒక దళిత యువకుడి ని పొట్టన పెట్టుకున్నారు.?ఈ హత్య కేసులో స్థానిక ఎమ్మెల్యే ప్రత్యక్ష భాగస్వామిగా ఉన్నారని దళితుల ప్రాణాలు అంటే మీకు అంత చౌకగా కనిపిస్తున్నాయా ఎమ్మెల్యే గారు?" అని ఆయన నిలదీశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఈ ఉదంతంపై ఏమీ పట్టనట్లు వ్యవహరించడం బాధాకరమని అన్నారు. దళిత బిడ్డకు అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉన్న ఈ నాయకులు రేపు ఏ మొహం పెట్టుకొని మాదిగ వాడల్లో, పల్లెల్లో ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. మాదిగ జాతి భవిష్యత్తు మరియు అస్తిత్వమే తమకు ముఖ్యమని, దీనిపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. లాక్ అప్ డెత్ కేసులో బాధ్యులైన వారందరిపై హత్య నేరం మోపి 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సర్వీస్ నుంచి పూర్తిగా తొలగించాలన్నారు లేనిపక్షంలో తాము ఇప్పటి వరకు శాంతి యుతంగా నిరసన తెలిపామని ఇకపై రోడ్డు ఎక్కి తాడోపేడో తేల్చుకుం టామని హెచ్చరించారు .ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవింద నరేష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, సీమ శ్రీనివా సరావు, కార్ల సుందర్ బాబు, మేదర లలిత, ఏపూరి వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, ఏపూరి సత్యరాజు, బకరం శ్రీనివాస్, కాంపాటి పుల్లయ్య, కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు, కుడుముల శ్రీను, బొడ్డు కుటుంబరావు, కొండపల్లి సూర్యప్రకాష్, ఆకారపు కొండలు, కర్ల శివ, పందిటి నవీన్, బైరపాక విజయ్, బుర్ర సునీల్, కర్ల కమల్, పంది సాయి, తదితరులు పాల్గొన్నారు.



# కోల్ ముంతల్ పహాడ్ సర్పంచిగా సరస్వతీ రవి నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒకసారి గెలవడమే కష్టంగా ఉన్నటువంటి ఈ రోజుల్లో కొండమల్లేపల్లి మండలంలోని కోల్ ముంతాల్ పహాడ్ సర్పంచ్ గా 2019లో రవి నాయక్ ఎన్నిక కాగా 2025లో మహిళ అభ్యర్థి అయిన రవి నాయక్ భార్య సరస్వతి రవి నాయక్ బరిలో దిగి తన సమీప అభ్యర్థిపై పై 8 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. సాధారణంగా ఇది అందరికీ సాధ్యపడినప్పటికీ ప్రజల ఆదర అభిమానాలు మన్ననలు పొంది మరొకసారి అవకాశాన్ని అందిపుచ్చుకుంటున్న ఈ దంపతులు ప్రజాసేవలో చిరకాలం కొనసాగాలని ప్రజానికం అభిప్రాయపడుతున్నారు.



# ముదిగొండ గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా - మల్లెపల్లి జీవన్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గం లో స్థానిక సంస్థ ఎన్నికలు జరిగి సర్పంచుల ఎన్నిక పూర్తయినప్పటికీ ఉపసర్పంచులు నేటితో గ్రామపంచాయతీల్లో ఎన్నుకున్నారు. మండలంలోని ముదిగొండ గ్రామపంచాయ ఉప సర్పంచ్ గా మల్లెపెల్లి జీవన్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎంపిటిసిగా పనిచేశానని గ్రామ అభివృద్ధికి సర్పంచ్తో సహా వార్డు సభ్యులకు తన సూచనలు సలహాలు అందించి గ్రామ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. తనకి అవకాశం తగ్గడం పట్ల ఎమ్మెల్యే బాలు నాయక్ కు గ్రామ సర్పంచ్కు గ్రామ ప్రజలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.



# కట్టకొమ్ముతాండ సర్పంచ్ గా నేనావత్ జ్యోతి పాండు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

స్థానిక సంస్థ ఎన్నికల్లో దేవరకొండ మండలంలోని కట్ట కొమ్ము తండా సర్పంచిగా నేనావత్ జ్యోతి పాండు నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన తండా ప్రజానీకానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. తండా అభివృద్ధి కోసం పనిచేస్తామని తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారంతో తండాలో మిగిలిపోయిన పనులు భవిష్యత్తు ప్రణాళికలను రచించి ఆదర్శ తండా గా తీర్చిదిద్దుతానని తెలిపారు. తనతో పాటు గెలిచిన వార్డు సభ్యులందరికీ ఉప సర్పంచ్ కు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



# విద్యుత్ వినియోగదారుల ఫోరం సమావేశం

- పెద్దసంఖ్యలో పాల్గొన్న విద్యుత్ వినియోగదారులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న దీర్ఘకాల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేకంగా ఫోరం సమావేశం నిర్వహించామని విద్యుత్ శాఖ సిజిఎం రామానుజ నాయక్ అన్నారు. సూర్యాపేట పట్టణం లోని జమ్మిగడ్డ లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో సిజిఎమ్ రామానుజ నాయక్ పాల్గొని వినియోగదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి ఫిర్యాదు ను నమోదు చేసుకుని నేరుగా పిర్యాదుదానికి సమాధానం తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వినియోగదారులు పాల్గొని కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్ లు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. గృహాలకు సంబంధించిన విద్యుత్ సమస్యలను ఫోరం దృష్టికి తీసుకుని . ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు వెంకట్, సూర్యాపేట ఎస్ ఇ ఫ్రాంక్లిన్, డి ఇ స్వామి నాయక్, ఎడి శ్రీనివాస రావు, రాములు నాయక్, వెంకట కృష్ణయ్య డి టి, ఎల్ సి గోపయ్య, ఎ ఇలు, లైన్ మెన్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



# పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

-16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం

**హైదరాబాద్,డిసెంబర్20 నీలగిరి వార్త**

పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఇటీవలి ఫలితాలపై పోస్ట్మార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధి కోసం పనిచేస్తుంది

- రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**



బాలెంల గ్రామం అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగినగ్రామపంచాయతీ ఎన్నికల్లో బాలెంల గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన గాలి మమత నాగేష్ బిఆర్ ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాత్రి శేఖర్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మరియు స్ప్రెడ్ ఇండియా చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, సర్పంచ్‌గా ఎన్నికైన గాలి మమత నాగేష్ ని హృదయపూర్వకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకే కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారపల్లి ప్రభాకర్, ఆలకుంట్ల ముతిలింగం, పలాస నరేష్ గౌడ్, కల్లపల్లి ప్రశాంత్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులు, భద్రతే టిడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

## - ప్రెస్ క్లబ్ నుంచే సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 20 :**

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, జీవన భద్రత, గౌరవాన్ని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు స్వచ్ఛందంగా తరలివచ్చి సంఘంలో చేరారు. ఈ సందర్భంగా టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ కేవలం యూనియన్ మాత్రమే కాదని, ఇది జర్నలిస్టుల కుటుంబమని అన్నారు. వృత్తిలో ఎదురయ్యే ఒత్తిళ్లు, అవమానాలు, అనిశ్చితి పరిస్థితుల్లో జర్నలిస్టులకు అండగా నిలవడమే సంఘ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇక్కడ వ్యక్తిగత ద్వేషాలు, రాజకీయ రంగులు లేవని, జర్నలిస్టుల సమస్యలే కేంద్రబిందువని పేర్కొన్నారు. ఇతర యూనియన్లలో ఉన్న జర్నలిస్టులకు భరోసా ఇస్తూ, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. రాబోయే రోజుల్లో అక్రిడిటేషన్, సంక్షేమ పథకాలు, జీవన భద్రత వంటి అంశాలపై నిర్మాణాత్మక ఉద్యమాలు, శాంతియుత పోరాటాలు చేపట్టేందుకు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, కందరబోయిన నాగకృష్ణ, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కుంభం రవికుమార్, ఈ. వెంకట రావు,




ఎన్. స్వాతి, రాంబాబు, శిల్ప, శ్రీనివాస రావు, నక్క లక్ష్మయ్య, రామకృష్ణ, డి. రాం చందర్, బొల్లి రమేష్, పి. సంతోష్ కుమార్, గంటెల కుమార్, ఏ. వెంకట నరసింహారెడ్డి, గౌరవరపు జగదీష్, కొప్పు రావూరి రఘువీర్, కుక్కల నాగభూషణం, పర్సా వెంకట్ గౌడ్, దోర్నాల బాబు, షేక్ సిరాజుద్దీన్, ఇమ్మానుయేల్, ఎస్.కె. సొందు మియా, ఏ. మధు, కొండా శ్రీనివాస్, కరాటే వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో మెగా వైద్య శిబిరం నిర్వాణం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం చెవు, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధుల పరిశీలనకు మెగా ఆరోగ్య శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ తీగల ఉదయ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, బోధేతర సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ శరీరంలో చెవు, ముక్కు, గొంతు అత్యంత కీలకమైన అవయవాలుగా పేర్కొన్నారు. పర్యావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ అవయవాలపై ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరు చెవు, ముక్కు, గొంతు ఆరోగ్య పరిరక్షణపై అప్రమత్తంగా ఉండాలని, కాలానుగుణంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తీగల ఉదయ్ కుమార్ రెడ్డి వైద్య బృందంలోని ఇతర వైద్యులు సమగ్రంగా పరీక్షలు నిర్వహించగా కళాశాల




ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ చందర్, వైద్య బృందం చిట్టి, మల్లికార్జున్, శివ కుమార్, సునీత, నరేష్ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది ఈ శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందడంతో శిబిరం అత్యంత ప్రయోజనకరంగా ఉపయోగపడింది.

# ఏఐసిసి ఇన్చార్జి మీనాక్షి నటరాజన్న మర్యాదపూర్వకంగా కలిసిన

## - వరంగల్ డిసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో ఉండబడిన 317 గ్రామ పంచాయతీలకు 212 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుచుకోవడం జరిగినది ఈ విషయంపై పూర్తి స్థాయి రిపోర్టును వరంగల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ నేడు హైదరాబాద్ లో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ విశ్వనాథం సచిన్ సావంత్ రాష్ట్ర అధ్య క్షులు మహేష్ కుమార్ గౌడ్ కు నివేదికను అందించడం జరిగినది అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన బిజెపి ఆఫీసుల ముందు చేపట్టిన ధర్నా యొక్క పూర్తి వివరాలను ధర్నా యొక్క పరిస్థితిని ఇన్చార్జిలకు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వివరించడం జరిగినది. అదేవిధంగా రేపు అన్ని మండలాలలో జరగనున్న పనికి ఆహార పథకం లోని మహాత్మా గాంధీ పేరును తొలగించడం పై నిరసిస్తూ చేపట్టబోయే కార్యక్రమాలను కూడా వివరించడం జరిగినది రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆదేశం మేరకు ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం యొక్క ఫలాలను కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచే విధంగా పనిచేస్తానని మీనాక్షి నటరాజన్ కి మహేష్ కుమార్ గౌడ్ కు కార్యదర్శులకు వివరంగా తెలుపుతూ మరి ముఖ్యంగా నా మీద నమ్మకంతో వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమించిన వీరందరికీ మరొకసారి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలపడం జరిగినది.



# పర్యాటక బ్రోచర్ ఆవిష్కరించిన వరంగల్ జిల్లా కలెక్టర్

**- వీకెండ్ డెస్టినేషన్ గా వరంగల్.**

**- పర్యాటక ప్రదేశాల సమాచారంపై పోటీలు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పర్యాటక శాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ గా చెయ్యడానికి ఔత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్సైట్ లో అప్లోడ్ చెయ్యడానికి ఈ పోటీని నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశం లో , సంధ్య రాణి అదనపు కలెక్టర్ , కృష్ణవేణి, .రామ్ రెడ్డి , జిల్లా పర్యాటక శాఖ అధికారి యం శివాజీ, ఇతర అధికారులు పోస్టర్ ను విడుదల చేశారు.

**వీకెండ్ డెస్టినేషన్ గా వరంగల్**

రాజధాని హైదరాబాద్ నుంచి రెండు, మూడు గంటల ప్రయాణంలోనే చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వైభవం, అభయారణ్యాలను ఆస్వాదించాలంటే ఉమ్మడి వరంగల్ ను సందర్శించాల్సిందే. కాకతీయుల చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిచిన, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం, ఘనపురం కోటగుళ్లు, లక్నవరం సరస్సు , పాకాల సరస్సు,భోగత జలపాతం, మేడారం జాతర, ఏటూరునాగరం, తాడ్వాయి అభయారణ్యాలు, పాండవుల గుహలు దేశ, విదేశీ పర్యాటకులు ఇష్ట పడే ప్రాంతాలు చాలా ఉన్నాయి. సాహస క్రీడల ప్రాంతాలు, చరిత్రక లోకల్ ఫుడ్ వరంగల్ కు ప్రత్యేకంగా గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాల పరిచయంలో భాగంగా 100 ప్రదేశాలను 'వీకెండ్ డెస్టినేషన్లు'గా మార్చేందుకు పర్యాటక అభివృద్ధి సంస్థ సరికొత్త ప్రయత్నాన్ని ప్రారంభించింది. ఇప్పటికి అంతగా వెలుగులోకి రానివి ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు హైదరాబాద్ తో పాటు జిల్లాల నుం పర్యాటకుల్ని పెంచాలన్నది ప్రధాన లక్ష్యం. వీకెండ్ ట్రిప్ ప్లాన్స్....వీకెండ్ ట్రిప్ లపై ఆసక్తి ఉన్నవారు హైదరాబాద్లోనే సుమారు 10 లక్షల మంది ఉంటారని పర్యాటక సంస్థ అంచనా వేసింది. ప్రధానంగా ఐటీ ఉద్యోగులతోపాటు వర్సిటీల్లో విద్యార్థులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు తమ స్నేహితులు, కుటుంబాలతో ప్రయాణాలకు ఆసక్తి చూపిస్తున్నారని గుర్తించింది. ఈ 'హైపర్ లోకల్ టూరిస్టు'లను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి 50-200 కి.మీ. దూరంలో 100 వారాంతపు




పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సేకరిస్తోంది. ప్రధానంగా శని, ఆదివారాలు.. లేదా ఇతర సెలవు రోజుల్లో ఒకట్రెండు రోజులు సరదాగా వెళ్లివచ్చే ప్రదేశాలను ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ, సమీపంలోని వసతి సదుపాయాలు. అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, స్థానిక వంటకాలు వంటి పూర్తి సమాచారాన్ని పర్యాటక సంస్థ అధికారులు సేకరిస్తున్నారు. 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పోటీలకు ఆహ్వానం రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించే విధంగా '100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ వల్లూరు క్రాంతి వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా 3 ఫొటోలు, 60 సెకెన్ల వీడియో, వంద పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జన వరి 5లోగా ఎంట్రీలను పంపాలని సూచించారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ, వసతి తది తర వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు ఇస్తామన్నారు. పది మందికి కన్సొలేషన్ బహుమతులు అంద జేస్తామన్నారు. సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్లో బహుమతులను ప్రదానం చేస్తారు.

# వరంగల్ ప్రధాన కూరగాయల మార్కెట్లో వ్యాపారం చేస్తూ మరణించిన వ్యాపారి కుటుంబానికి

**- వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం తరపున**

**- ఆర్థిక సహాయం అందించారు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్లో వ్యాపారం చేస్తూ చనిపోయిన వ్యాపారి బైరగోని నారాయణ గౌడ్ కుటుంబ సభ్యులకు కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం వ్యాపారి భార్య భాగ్యలక్ష్మి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గులాం సర్వర్ మున్న, కోశాధికారి మల్లూరి బాబురావు, కాసర్ల రాజు, కర్ర వెంకటేశ్వరరావు, పరుష వీరన్న, రావిచెట్టు శ్రీనివాస్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.




# రేపు శివనగర్ రామాలయంలో పడిపూజ,మహా అన్నదానం

**- హరి హర పుత్ర అయ్యప్ప సేవా సమితి పడిపూజ పోస్టర్ ఆవిష్కరించిన కార్పొరేటర్- నేడు అయ్యప్ప స్వామి నగర సంకీర్తన.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నగరంలోని శివనగర్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం రామాలయంలో హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 22 సోమవారం ఉదయం మహా పడిపూజ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు బత్తిని సతీష్ కుమార్ గురు స్వామి, బత్తుల సత్యం తెలిపారు. శనివారం హరిహరపుత్ర సేవా సమితి మహా పడిపూజ పోస్టర్ ను 34 డివిజన్ శివనగర్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహా పడిపూజ అన్నప్రసాద వితరణ నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.నిర్వాహకులు బత్తిని సతీష్ కుమార్ గురు స్వామి, మాట్లాడుతూ నేడు ఆదివారం అయ్యప్ప స్వామి నగర సంకీర్తన శివనగర్ నాల్గవ ప్లాట్ఫామ్ సమీపంలోని సిద్ధిబుద్ధి వినాయక దేవాలయం నుండి నగర సంకీర్తన ప్రారంభం అవుతుందని డిసెంబర్ 22 సోమవారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మహా పడిపూజ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తుందందున నగరంలోని అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.




# వైభవంగా శ్రీ శివానందమూర్తి గురు 97వ జయంతి వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మాధవుడే మానవ అవతారం ఎత్తి గురు రూపంలో భక్తులను ఉద్ధరించడానికి వచ్చినవాడే గురువని గురువు అంటే ఒక రూపం కాదు ఒక శరీరం కాదు అది ఒక శక్తిని ఆ గురువు కోరిన కొరకలను తీర్చడానికి తీర్చడానికి వచ్చిన వారే గురువు అని ఆ గురువు యొక్క శివానందల వారు వరంగల్లో 400 సంవత్సరాలు ఉంటాను అనడం అది ఒక గొప్ప అద్భుతం అని దానికి తగ్గట్టుగా పూర్తి భక్తి భావంతో వృధా నక్షత్రం విరాజిల్లడం భక్తుల కొంగుబంగారం అవ్వడం ఆనందదాయకమని పూజ గురుదేవుల రెండవ కుమారుడు సినీ నిర్మాత కందుకూరి రాజశేఖర్ అన్నారు ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని ఆచరించిన వాడికి ప్రత్యక్షంగా దైవ బలం తోడవుతుందని అందుకని ప్రతి వాళ్లు సనాతన ధర్మంలోనే ఉండాలని దాన్ని కాపాడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ అడిషనల్ డీజీపీ తివారిగారు వివేరా హొటల్ వెంకటరెడ్డి ప్రొఫెసర్ సుదర్శన్ రావు ట్రస్ట్ వండర్ సాయి నారాయణ త్రిపురనేని గోపీచంద్ సాదా శివుడు మాదాపూర్ సదాశివుడు సోమారామయ్య పాల్గొన్నారు కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ భోజనం ఏర్పాటు చేశామని అందరికీ ప్రసాదాలు కూడా ఇచ్చామని సుమారు రెండు వేల మంది పాల్గొన్నారు కార్యక్రమానికి హాజరైన రెండు వేల మందికి భోజన వసతి కల్పించామని అందరికీ ప్రసాదాలు అందించామణి త్రిపురనేని గోపీచంద్ తెలిపారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# రోటరీ ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ మరియు సామాజిక సమరసత వేదిక వారి సంయుక్త ఆధ్వర్యంలో సంచార జాతులకు రగ్గుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రోటరీ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో, తీవ్ర చలి వల్ల ఇబ్బందిపడుతున్న ప్రజల యొక్క సంక్షేమం కోసం, సంచార జాతుల యొక్క క్షేమం కోసం రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి మరియు జెమ్స్ నిజామాబాద్ వారి సహకారంతో, సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఈరోజు మహిళలు మరియు పురుషులకు రగ్గులను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించినటువంటి రోటరీ క్లబ్ వారు భవిష్యత్తులో కూడా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుంటామని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఆర్కే కళాశాల సీఈవో డాక్టర్ యం. జైపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ యాచం శంకర్, సెక్రటరీ సబ్బాని కృష్ణహరి, మరియు సామాజిక సమరసిత వేదిక గౌరవ అధ్యక్షులు రామచంద్రం , బాలరాజు గౌడ్, రాజేందర్ మరియు ఇతర సభ్యులు సత్యం, సుధాకర్, నవీన్, నర్సింలు పాల్గొన్నారు.







# సేవలో సాటిలేని 'సాయిబాబా ముదిరాజ్' - కన్నారెడ్డి గ్రామానికి వీధిలైట్ల వితరణ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి (నాగిరెడ్డిపేట్ )**

పేరుపల్లి సాయి బాబా పదవుల కంటే సేవకే ప్రాధాన్యత ఇస్తారు.. పుట్టిన ఊరి అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తారు. ఆయనే బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి, బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకుడు. ప్రముఖ సేవాతత్పరులు పేరుపల్లి సాయిబాబా ముదిరాజ్. తన దాతృత్వంతో నాగిరెడ్డిపేట్ మండలం కన్నారెడ్డి గ్రామంలో మరోసారి వార్తల్లో నిలిచారు.సొంత ఖర్చుతో వెలుగుల కానుకగ్రామస్తుల ఇబ్బందులను గుర్తించిన సాయిబాబా ముదిరాజ్, తన సొంత నిధులతో 30 ఎల్ఈడి (ఎల్ఈడి) వీధిలైట్లను వితరణగా అందజేశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పామగల సాయిలు సమక్షంలో ఈ లైట్లను అప్పగించారు. ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా, ఒక బాధ్యతగల పౌరుడిగా ఆయన చేసిన ఈ పని పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాతృత్వానికి నిలువుటద్దం రాష్ట్రస్థాయిలో బీసీ సంఘం బాధ్యతలు నిర్వర్తిస్తూనే, తన మూలాలను మర్చిపోకుండా కన్నారెడ్డి గ్రామ అభివృద్ధిలో సాయిబాబా భాగస్వామ్యం కావడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నా గ్రామం వెలుగులతో నిండాలి, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం ఉండాలనే ఉద్దేశంతోనే ఈ చిన్న ప్రయత్నం చేశాను. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్ర మాలు కొనసాగిస్తాను," అని పేర్కొన్నారు.



కొనియాడిన ప్రజాప్రతినిధులు సాయిబాబా ముదిరాజ్ సేవా దృక్పథాన్ని గ్రామ సర్పంచ్ పామగల్లా సాయిలు, ఉపసర్పంచ్ మర్కంటి వినోద మరియు యువనాయకుడు పేరుపల్లి మహేందర్ ముదిరాజ్ ప్రత్యేకంగా అభినందించారు. ఇతర యువతకు సాయిబాబా ఒక స్ఫూర్తిప్రదాతగా నిలుస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు గ్రామయువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# మహారాజ్ సంత్ గాడ్గే బాబా 69 వ వర్ధంతి సందర్భంగా బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో సంత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా బీసీ సాధికారిత సంఘం నేతలు నివాళులు అర్పించారు.కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ మహారాజ్ సంత్ గాడ్గే బాబా రాజక కులంలో జన్మించిన మహానుభావుడని,గొప్ప సంఘ సంస్కర్త అని,రజక కులంలో జన్మించిన సంత్ గాడ్గే బాబా రజక కులానికే గర్వకారణం కాకుండా యావత్ బీసీ కులానికి గర్వకారణమని మహారాష్ట్ర ప్రభుత్వం తన పేరున విశ్వవిద్యాలయాన్ని,పోస్టల్ స్టాంపు ల వంటి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టడం గొప్పతనమని కొండ దేవయ్య అన్నారు పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ మాట్లాడుతూ మహారాజ్ సంత్ గౌడ్గే బాబా మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలో జన్మించారని, సుచి,శుభ్రత చేస్తూ,దైవ భక్తికి సంబంధించిన సంకీర్తనలతో ప్రజలను చైతన్య పరుస్తూ రోడ్లను శుభ్రపరుస్తూ ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేసిన మహానుభాడని,ఆయన ఆశయాలను,సిద్ధాంతాలను ఆదర్శాలను ప్రభుత్వాలు కొనసాగించాలన్నారు.లింగంపల్లి దేవయ్య బీసీ సాధికారిత సంఘం రూరల్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ, మహారాజ్ సంత్ గాడ్గే బాబా 69 వ వర్ధంతి బీసీ సాధికారిత సంఘము ఆధ్వర్యంలో జరుపుకోవడం,ఇట్టి కార్యక్రమంలో రాజకులే కాకుండ అన్ని బీసీ కులాల వారు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం నేతలు ఇల్లందుల వెంకటేష్, పిస్నింటి హన్మాండ్లు బుర్ర దశగౌడ్ కోరుధాల తిరుపతి,కుంభం రవీందర్,చేను హేలపతి ముద్రకొల నర్సయ్య మొగిలి అంజయ్య ఎల్.తిరుపతి ఎన్.నర్సయ్య కె.శ్రీనివాస్ పొలాస చిరంజీవి కనపర్తి ప్రభాకర్ ఆన్నారపు దేవయ్య,బుర్ర లక్ష్మి రాజం ఒడ్డేర జంపన్న,అర్బన్ కాలని అనిల్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంను సందర్శించిన వాణి విద్యాలయం విద్యార్థులు

## - కరస్పాండెంట్ బద్ధం అనంతరెడ్డి ఆద్వర్యంలో వాణి విద్యాలయం విద్యార్థులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని మండెపల్లి గ్రామంలో ఉన్న "ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంను సందర్శించడం జరిగింది వృద్దులు సుమారుగా 50 మంది వరకు ఉన్నారు పాఠశాల కరస్పాండెంట్ బద్ధం అనంతరెడ్డి ఆద్వర్యంలో పాఠశాల తరుపున సుమారు 10,000 వేల రూపాయల విలువగల దుస్తులను వృద్ధ మహిళలకు చీరలను మరియు వృద్ధ మగవారికి లుంగీలు తువ్వాలలు బహుమతులుగా ఇవ్వడం జరిగింది దానికి వృద్దులు మరియు వృద్ధాశ్రమం నిర్వహకులు విద్యార్థులకు పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు ఇందులో భాగంగా విద్యార్థులు వారి ప్రదర్శనలలో వృద్దులను ఆనందపరచారు వారి ప్రదర్శనలు వారి చిన్నతనపు గుర్తులను జ్ఞప్తికి తెచ్చాయి వృద్ధాశ్రమ నిర్వాహకులు వారు చేపడుతున్న కార్యక్రమాల గూర్చి విద్యార్థులకు అవగాహన కలిగించారు.










# శ్రీ ఆంజనేయ రైస్ మిల్లు సీజ్: 21 వేల క్వింటాళ్ల ధాన్యం మాయం

## - కొనాయిపల్లి ప్రధాన రహదారి పక్కనే గల రైస్ మిల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని కొనాయపల్లి రోడ్డులో గల శ్రీ ఆంజనేయ రైస్ మిల్లులో భారీ అక్రమాలు వెలుగుచూశాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, కస్టమ్ మిల్లింగ్ రైస్ అప్పగించడంలో విఫలమైన ఈ మిల్లును సివిల్ సప్లై అధికారులు శనివారం సీజ్ చేశారు. మిల్లులో ఉండాల్సిన వేల క్వింటాళ్ల ధాన్యం మాయం కావడంతో అధికారులు విచారణ వేగవంతం చేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి చంద్ర ప్రకాశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గత ఖరీఫ్ సీజన్‌లో ఈ మిల్లు ప్రభుత్వం నుండి సుమారు 22,213 క్వింటాళ్ల ధాన్యాన్ని మిల్లింగ్ కోసం సేకరించింది. నిబంధనల ప్రకారం మిల్లింగ్ పూర్తి చేసి నిర్ణీత గడువులోగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కి బియ్యం అప్పగించాల్సి ఉంది. అయితే యాజమాన్యం ఇప్పటి వరకు ఒక్క గింజ కూడా ప్రభుత్వానికి తిరిగి ఇవ్వలేదు. దీనిపై అధికారులు గతంలోనే పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, యాజమాన్యం స్పందించకపోగా అధికారులకు అందుబాటులోకి రాకుండా తప్పించుకు తిరుగుతోంది. దీంతో అధికారులు మిల్లు గోడకే నోటీసులు అంటించి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగు చూశాయి. రికార్డుల ప్రకారం మిల్లులో 55,534 ధాన్యం బస్తాలు ఉండాలి. కానీ భౌతికంగా లెక్కించగా కేవలం 34,493 బస్తాలు మాత్రమే ఉన్నట్లు తేలింది. అంటే సుమారు 21,041 బస్తాల ధాన్యం మిల్లు నుండి మాయమైంది. యాజమాన్యం మధ్య నెలకొన్న అంతర్గత విభేదాల కారణంగానే ఈ అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ధాన్యం బస్తాలను స్వాధీనం చేసుకున్న అధికారులు, మిల్లును సీజ్ చేశారు. ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసినందుకు గాను మిల్లు యాజమాన్యంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఎస్ఓ చంద్ర ప్రకాశ్ స్పష్టం చేశారు.



# కోనరావుపేట మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు గా సుద్దాల సర్పంచ్ కుంటేల్లి నాగరాజు ఏకగ్రీవ ఎన్నిక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం సర్పంచుల పోరమ్ ఎన్నుకోవడం జరగింది మెజారిటీ సర్పంచులు సుద్దాల గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు లేకుంటే ఎలా ఉపాధ్యక్షులుగా అజ్మీరా తండా సర్పంచ్ అజ్మీరా జయరాం వట్టిమల్ల సర్పంచ్ జనరల్ సేకట్రరీ గుండా వెంకటేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇచట కోనరావుపేట మండల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ పిల్లల సహజ జ్ఞానాన్ని అడ్డుకుంటుంది

## - జి.ఎం రాధాకృష్ణ శ్రీవాణి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**




చంటి పిల్లలను తల్లి ఎత్తుకుని చందమామను చూపిస్తూ అన్నం తినిపించే రోజులు పోయి మొబైల్ మాయలో ముంచి ఏడ్పు మాన్పించే రోజులు వచ్చాయని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ శ్రీవాణి దంపతులు అన్నారు. సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో భాగంగా మందమర్రి ఏరియాలో శనివారం ఉదయం వెల్ బేబీ షో కార్యక్రమం జిఎం ఎన్. రాధాకృష్ణ శ్రీవాణి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ శ్రీవాణి మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు పిల్లల సహజ జ్ఞాన తృష్ణను హరిస్తుందని అన్నారు. ప్రకృతి పరిశీలన, పరిసరాల పరిచయాలు పసిపిల్లలకు మేలు చేస్తాయని, తల్లిదండ్రులు ఆ దిశగా ఆలోచన చేయాలన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలంటే గతంలో చెడు అభిప్రాయం ఉండేదని కాని నేడు దేశ విదేశాల్లో మంచి స్థానాల్లో కార్మిక ప్రాంత పిల్లలు ఉన్నారు అని అన్నారు. గుర్తింపు సంఘం కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డీ.వై.సీ.ఎమ్.ఓ డాక్టర్ మధు, కే.కే డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ కె. నాగేశ్వర్ రావులు పిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. శారీరక ఎదుగుదల మాత్రమే కాకుండా మానసిక ఎదుగుదలకు తీసుకోవాల్సిన శ్రద్ధ గురించి పిల్లల వైద్యురాలు డాక్టర్ శైలజ వివరించారు. ఈ పోటీలో సుమారు 40 మంది పిల్లలు పాల్గొన్నారు. ఇందులో బహుమతి పొందిన వారికి 23వ తేదీన జీఎం కార్యాలయంలో జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలలో బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.జి.ఎమ్ సి.హెచ్. అశోక్, సీనియర్ పర్సనల్ అధికారి బొంగోని శంకర్ పాల్గొన్నారు..

# తమ్మిశెట్టి విజయ్ విజయ ప్రభంజనం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి మార్కెట్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఎన్నికల్లో విజేత సూపర్ మార్కెట్ యజమాని తమ్మిశెట్టి విజయ్ కుమార్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిటీ సభ్యులు కే. మహేందర్ రెడ్డి, రోడ్డ మోహన్, ఆర్. వెంకటేశ్వర్లు, పిట్టల సుధాకర్ మాట్లాడుతూ శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన పోలింగ్ లో 511 ఓట్లకు గాను 469 ఓట్లు పోలింగ్ జరిగిందని అన్నారు. బరిలో నిలిచిన ఇద్దరు వ్యాపారులు తమ్మిశెట్టి విజయ్ మూడు వందల ఓట్లు, మాయ రమేష్ 169 ఓట్లు సొంతం చేసుకోవడం జరిగిందని తెలిపారు. 2021, 2023, నేడు వరసగా మూడు సార్లు జరిగిన ఎన్నికల్లో విజయ్ కుమార్ విజయబాహుట ఎగరవేశారు అని అన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధి కోసం తను శ్రమిస్తున్న తిరు గుర్తించిన మార్కెట్ వ్యాపారులు తనకు ఓట్లు వేసినట్లు తెలిపారు. ఈ విజయం తనది కాదని ఈ విజయం మార్కెట్ వ్యాపారులదని చెప్పారు. పోటీ ప్రపంచంలో మార్కెట్ వ్యాపారులకు గిరాకీలు లేక తీవ్రమైన సవాల్ ఎదురుకుంటున్నట్లు ఈ సమస్య పరిష్కారం దిశగా త్వరలో వ్యాపారులతో



కలిసి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విజయ్ గెలుపుతో మార్కెట్ వ్యాపారులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. విజయ్ వెంట గడ్డం అనిల్, గంప ఆంజనేయులు, గుత్తికొండ శ్రీధర్, గంప అనిల్, మంద తిరుమల్, కడలి గుడ్ల శ్రీనివాస్, కళ్యాణి సతీష్, మామిడిగట్టు శ్రీనివాస్, శ్రీ రామోజీ సంతోష్ చారి, దిలీప్ టీలు, బాలాజీ గిఫ్ట్ సెంటర్ బ్రదర్స్, లూథర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా శాసనసభ్యులు

### - ఎల్లారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిపై వేటు

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



ఎల్లారెడ్డి మండలం సోమార్‌పేట్ గ్రామంలో ఇటీవల జరిగిన దురదృష్టకర సంఘటనపై స్థానిక శాసనసభ్యులు మదన్ మోహన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తన మనసును తీవ్రంగా కలచివేసిందని, గాయపడిన వారి పరిస్థితి చూసి మనస్తాపానికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. స్వయంగా ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించిన ఆయన, వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు.

**నైతిక బాధ్యతగా పదవి నుంచి తొలగింపు:**

ఈ ఘటనకు సంబంధించి ఎల్లారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షునిపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, పార్టీ నైతిక బాధ్యతగా ఆయనను పదవి నుండి తొలగిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ప్రజల్లో న్యాయం పట్ల నమ్మకాన్ని నిలబెట్టడమే తమ ప్రథమ బాధ్యతని ఈ సందర్భంగా శాసనసభ్యులు స్పష్టం చేశారు.

**చట్టం ముందు అందరూ సమానులే:**

ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసు విచారణ కొనసాగుతోందని, దోషులు ఎవరైనా సరే చట్టం నుండి తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. దోషులకు కచ్చితంగా శిక్ష పడుతుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల బాధల్లో భాగస్వామిగా ఉంటూ, వారి పక్షాన పోరాడుతుందని మదన్ మోహన్ పునరుద్ఘాటించారు.

## ప్రభుత్వ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి పట్టణంలోని మదర్ థెరిసా ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు కె. భువనేశ్వరి ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి ఏ.నిర్మల, సీనియర్ అడ్వకేట్ మొహమ్మద్ సంధాని, సబ్బని సదయ్య, మండల విద్యాధికారి రాథోడ్ రమేష్, దేవా రాజ్ పాల్గొన్నారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఉపన్యాస, వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. మానవ హక్కులు, రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.




## భక్తుల సౌకర్యార్థం భీమేశ్వర భక్తుల వసతి గృహం పరిసరాల్లో మట్టి, కంకర తొలగింపు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని భీమేశ్వర భక్తుల వసతి గృహం సముదాయం మరియు పరిసర ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. భక్తుల రాకపోకలకు ఆటంకంగా ఉన్న చుట్టుపక్కల మట్టి, కంకర, సిమెంటు అవశేషాలను తొలగించి ప్రదేశాన్ని సుభ్రంగా ఉంచాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఆలయ ఈవో రమాదేవి ఆలయ ఉద్యోగులకు సూచనలు జారీ చేశారు ఈ కార్యక్రమాన్ని సానిటేషన్ ఏఈఓ అశోక్ కుమార్ ఏఈ రామకృష్ణారావు స్వయంగా పర్యవేక్షిస్తూ పనులు సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. భక్తుల సౌకర్యం పరిశుభ్రతకు ఆలయ యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని అధికారులు తెలిపారు.



## 22 సోమవారం ప్రజావాణి వాయిదా

### - కలెక్టర్ కుమార్ దీపక్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిది :**



పంచాయతీ ఎన్నికలో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు 22వ తేదీన ప్రమాణ స్వీకారం ఉన్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికార యంత్రాంగం వారికి కేటాయించిన పనులలో నిమగ్నమై ఉంటారని ఈ కారణంగా సోమవారం రోజున జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు ఈ నెల 29వ తేదీ నుండి యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు.

## శాసనసభ్యులను మర్యాదపూర్వకముగా కలిసిన అన్నాసాగర్ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

అన్నాసాగర్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పాలపర్తి స్రవంతి – సాయగౌడ్, ఉప సర్పంచ్ గొర్గాంటి నాగరాజు మరియు వార్డు సభ్యులు స్థానిక శాసనసభ్యులను మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సహకరించవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, అభిమానులు మరియు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు శాసనసభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసిన రేపల్లెవాడ సర్పంచ్ దంపతులు

**నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

రేపల్లెవాడ గ్రామ సర్పంచ్‌గా రెండోసారి ఎన్నికై, ప్రజల మన్ననలు పొందిన వనిత సాయిరాం దంపతులు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. అభినందనల జల్లు:సర్పంచ్‌గా తిరిగి ఎన్నికైన వనిత సాయిరాంను శాసనసభ్యులు శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. గ్రామాభివృద్ధిలో అంకితభావంతో పనిచేసి, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రేపల్లెవాడ గ్రామానికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని శాసనసభ్యులు హామీ ఇచ్చారు. తమ విజయానికి సహకరించిన ప్రతి గ్రామస్తులందరికీ కృతజ్ఞతా భివందనాలు తెలియజేసిన వనిత సాయిరాం.



## నాలుగవ వార్డు ప్రజలు ఆధ్వర్యంలో వట్టెంల గ్రామ సర్పంచి రంగు వెంకటేశం గౌడ్ కు సన్మానం

### - నాలుగవ వార్డు సభ్యులు మంద అనూష రాజేందర్ కు ముష్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో నాలుగవ వార్డు ప్రజలు ఆధ్వర్యంలో వట్టెంల గ్రామ సర్పంచిగా ఎన్నికైన రంగు వెంకటేశం గౌడ్ ని అలాగే నాలుగవ వార్డు మెంబర్ మంద అనూష రాజేందర్ ని ముష్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్డ్ ప్రజల సమక్షంలో శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది ఇచట ఎగుర్ల వెంకటస్వామి శ్రీనివాస్ మేకల కనకయ్య గట్టు కొమురయ్య రంగు శ్రీనివాస్ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఉజ్వల హైస్కూల్ లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం

### - అధిక సంఖ్యలో పాల్గొన్న తల్లిదండ్రులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఉజ్వల హై స్కూల్ లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ అరుణాద్రి మాట్లాడుతూ పిల్లల చదువుల అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. పిల్లలను సమయానికి ప్రార్థనలకు పంపాలి అని కోరారు. పిల్లల ప్రవర్తన మరియు క్రమశిక్షణ యందు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. పాఠశాల యందు రానున్న మహిళా దినోత్సవ రోజున తల్లిదండ్రుల కోరిక మేరకు పిల్లల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహిస్తామని అన్నారు. త్వరలో పాఠశాల యందు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. పాఠశాల డైరెక్టర్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల చదువు యందు శ్రద్ధ వహించాలని అన్నారు. సెల్ ఫోన్ల కు పిల్లలను దూరంగా ఉంచాలని అన్నారు. పిల్లల చదువులో ఏ సమస్య ఉన్న తెలుపాలన్నారు. ఇట్టి సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొన్న తల్లిదండ్రులు వారి వారి అభిప్రాయాలను తెలుపుతూ సమాచార నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. రీడింగ్ రైటింగ్ పై శ్రద్ధ వహించాలినీ అన్నారు. పిల్లల భౌతిక మరియు మానసిక అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు ఇట్టి సమావేశ కార్యక్రమంలో తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది శ్రీధర్ చంద్ర. రజియా సుల్తానా. సంధ్య. మౌలిక. అలేఖ్య. రమ్య. సారిక. లావణ్య. జయంతి. శ్రావణి. స్వాతి. మమత. మరియు తదితరులు పాల్గొన్నారు





## మహాత్ముడి పేరు తొలగింపుపై సమరభేరి

### - నాగిరెడ్డిపేటలో రేపు భారీ నిరసన

### - దివిటీ కృష్ణ ముదిరాజ్ నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు, సమన్వయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలకు విన్నపం. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పిలుపు మేరకు, ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించినందుకు నిరసనగా రేపు (డిసెంబర్ 21, ఆదివారం) ఉదయం 11 గంటలకు గోపాల్‌పేట (నాగిరెడ్డిపేట) మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. మహాత్ముడికి జరుగుతున్న అవమానాన్ని వ్యతిరేకిస్తూ, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ నిరసనను విజయవంతం చేయాలని నాగిరెడ్డిపేట్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దివిటి కృష్ణ ముదిరాజ్ పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేయడం జరిగింది.

## కొవ్వూరు మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యుటి ఎఫ్ కౌన్సిల్ నిర్మాణం గౌరవ అధ్యక్షులు శ్రీ శ్రీనివాసన్ అధ్యక్షులుగా ఆర్ సురేష్ కుమార్ సహఅధ్యక్షులుసిహెచ్ వినాగేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ భాష ఎన్నికయ్యారుమహిళా అధ్యక్షురాలు ఈ ఉమాదేవికోశాధికారి కె వెంకట్రావు బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని ఉపాధ్యాయుల కోరారు.



## సీనియర్ పాత్రికేయుడు గోపాలకృష్ణ మృతి

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**



తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు నందూరి గోపాల్ కృష్ణ (70 )శనివారం హఠాన్మరణంనాకు గురయ్యారు. ఆంధ్ర భూమి, విశాలాంధ్ర, విజన్ పత్రికల్లో ఈయన పని చేశారు. షార్ట్ హేండ్ నేర్చుకున్నారనటానికి గుర్తుగా ఎప్పుడూ ఆయన జేబులో పెన్సిల్ దర్శనమిస్తుంది. అందరికి తలలో నాలుకలా సహాయం చేయటానికి ముందుంటారు. రెండు రోజులుగా జ్వరం తో బాధ పడుతూ శనివారం ఉదయం జారీ నేలపై పడిపోయారు. అనంతరం ఆస్పత్రికి వెళ్లేందుకు ఓ వ్యక్తి ని సాయం కోరారు. ఇంతలోనే లైట్ గా స్ట్రోక్ వచ్చి మృతి చెందారని సమాచారం. ఇతని మేనల్లుళ్లు రాజమహేంద్రవరం లో పత్రికా రంగం లోనే వున్నారు. కాగా ఈయన మృతి వార్త విని తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ అద్వర్యం లో పలువురు పాత్రికేయులు ఆయన మృతదేహం వద్ద నివాళులు అర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరి ప్రార్థించారు. తాళ్లపూడి ఎంపీపీ జొన్నకుటీ పోసిరాజు, నివాళులు అర్పించారు. జె.ఏ.సి నాయకులు నాయకులు జోడాల వెంకట్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. తాళ్లపూడి తహశీల్ధార్ లక్ష్మీ లావణ్య తన సంతాపాన్ని తెలిపారు. వివిధ శాఖల ఉద్యోగులు కూడా సంతాపం తెలిపారు.

## ఘనంగా శారి డే దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు చీర అనేది భారతీయ సంస్కృతికి చిహ్నము అని చీర స్త్రీయొక్క గౌరవాన్ని హుందాతనాన్ని పెంచుతుంది అని ఎ బి ఎన్ పి ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం రామ్మోహన్ అన్నారు. కళాశాలలో డిసెంబర్ 21 ని సారీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శారి డే ను కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు కల్చరల్ కమిటి కోఆర్డినేటర్ ఎ రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించి మాట్లాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా రమేష్ మాట్లాడుతూ ప్రతీ అమ్మాయి మొదట తల్లి యొక్క చీర ను ఎంతో పదిలంగా ఉంచుకొని కట్టుకొంటారు అని భారతీయత అనేది చీరలో ఉట్టిపడుతుంది అని మొదటగా సిందూర కవిటి మరియు నిస్టుల హెబ్బార్ అనే ఫ్యాషన్ ప్రియులు 2020 లో చీరకు సంబంధించిన ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియచేయుట కు ఈ దినోత్సవాన్ని ఏర్పాటుచేయుట జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎ.రాణి పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చీరాల ప్రసిత్తాన్ని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల గణితశాస్త్ర అధిపతి సిహెచ్ దయాకర్ మాట్లాడుతూ మగువులకు ఎన్ని డ్రెస్ లు వున్నా డ్రెస్ లు అందాన్ని ఇస్తే చీర గౌరవాన్ని ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు వివిధ రకముల చీరలను ధరించి పాటలు మరియు ర్యాంప్ వాక్ ను సాంప్రదాయకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల కల్చరల్ కమిటీ సభ్యులు ఎస్.కె అయేషా, ఎ కాంతమ్మ, అహ్మదుల్లా ఖాన్, ఎం నూకరత్నం, డి ఎస్ ఎస్ జ్యోతి, విద్యార్థినులు పాల్గొన్నారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు గుంటూరు జిల్లా హోరేబు చర్చిలో లాల్పురం ఏరియా క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ సమితి వారి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి గుంటూరు జిల్లా సిఆర్పిఎస్ కమిటీ వారు అధ్యక్షులు జయరాజు సీనియర్ అడ్వైజర్ జేసుదాసు వారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ చిన్నారావు సిఆర్పిఎస్ చైర్మన్ డాక్టర్ గెడ్డం విలియమ్స్ బిషప్ డాక్టర్ గెడ్డం మనిషే బాబు డాక్టర్ మధుబాబు బిసఫ్ జోసెఫ్ బిషప్ డేవిడ్ రాజు బంగారురాజు పాస్టర్ శ్రీనివాసరావు తదితరులు హాజరై దేవుని మహిమ పరిచర్యమ్స్ దేవుని వర్తమానాన్ని అందిస్తూ ఆత్మా అనే అంశం మీద వారు వాక్యోపదేశాన్ని అందించరి తరువాత గుంటూరు కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ మహోత్సవ పురస్కార అవార్డులను గెడ్డం విలియమ్స్ గెడ్డం మనిషా బాబు గెడ్డం మధుబాబులకు ఘనంగా సత్కరించుకొనిరి ఈ కార్యక్రమంలో డిస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో జరిగింది సుమారి కార్యక్రమానికి వంద మంది పైగా దైవ సేవకులు హాజరై ప్రేమ విందును ఆరగించి ప్రార్థన ఆశీర్వాదాలతో క్రిస్మస్ గ్రీటింగ్స్ ను తెలియపరచుకొని ముగించుకొనిరి.




# నల్లమడుగు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రజాక్

**- బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ఎమ్మెల్యే రజాక్ కి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీపై మరియు ఆ పార్టీ నాయకత్వంపై ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం నెంబర్ 1గా నిలిచింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో 46 గ్రామ పంచాయతీల్లో ఏకగ్రీవంగా సర్పంచులు ఎన్నిక కావడం రాష్ట్రంలోనే ఒక రికార్డు.ఎమ్మెల్యే మదన్ మోహన్ సమర్ధ నాయకత్వంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, ఫలితంగా నియోజకవర్గంలోని 85% గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని, అదే నమ్మకంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు రజాక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు,



కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఫీ ఉద్దీన్ పలువురు లింగంపేట్ నాయకులు పాల్గొన్నారు.

# సహజ వనరుల పై శిక్షణ కార్యక్రమం

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రతి మహిళా పరిశ్రమక వేత్తగా ఎదగాలని డిఆర్డిఏ పిడి ఎన్ వీవీ ఎస్ మూర్తి అన్నారు కొవ్వూరు వెలుగు కార్యాలయంలో శుక్రవారం సహజ వనరుల పై శిక్షణ కార్యక్రమం జరిగింది ఏపీఎంకే నిర్మల కుమారి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్డిఏ పిడి ఎన్ వీవీ ఎస్ మూర్తి ఏపీ డి సత్యనారాయణ డిపిఎం ఎల్ హెచ్ బి హేమలత హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలకు పీఎంఈఎంఈ సీడ్ క్యాపిటల్ గురించి మరియు రిజిస్ట్రేషన్ ఉద్యమ ఆధార్ ఎఫ్ఎస్ఎస్ఏఐ జీఎస్టీ లైసెన్స్ ఉత్పత్తులు ఉత్పత్తి ప్రక్రియ అవసరమైన పరికరాలు వ్యాపార అంశాలపై డిఆర్డిఏ పిడి ఎన్ వీవీ ఎస్ మూర్తి అవగాహన కల్పించారు. ఏపీ డి సత్య నారాయణ మాట్లాడుతూ సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారానికి ఆధునిక సంకేతక ద్వారా అమలు చేయడం మరియు ఎఫ్ఎస్ఎస్ఏఐ ఉద్యమ ఆధార్ లైసెన్స్ ఉండటం వలన ఆహార ఉత్పత్తులను చేసే ప్రతి ఒక్కరు ఈ లైసెన్స్ ఉన్న ఉండాలని ఈ లైసెన్స్ ఉండడం ఏ ప్రదేశం వ్యాపారం చేయవచ్చునని అన్నారు చిన్న తరహా పెట్టుబడి వ్యాపారాలు పచ్చళ్ళు అప్పడాలు మామిడి తండ్రి పూతరేకులు చిరుధాన్యాలు పొడరు చింతపండు మొదలగుని ఫుడ్ ప్రాసెసింగ్



తయారు చేయుటకు డి ఆర్ డి సెర్ప్ మరియు పీఎం ఎఫ్ఎంఈ ద్వారా లోన్ సదుపాయం మహిళలకు అందజేస్తామని తెలిపారు . మరియు సహజ వనరులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో కొవ్వూరు చాగల్లు నిడదవోలు ఉండ్రాజవరం గోపాలపురం దేవరపల్లి పెరవలి నల్లజర్ల తాళ్లపూడి 9 మండలాల ఏపీఎంస్ సీసీలు ఎం ఎస్ ఏ లు మండలానికి ముగ్గురు చొప్పున వివో ఏలు సీఆర్పీలు హాజరయ్యారు.

# మంత్రి లోకేష్ ను కలిసిన విక్రమాదిత్య

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు ను రాజమహేం ద్రవరం విచ్చేసిన సందర్భం లో యువ నాయకులు అన్నదేవరపేట గ్రామనికి చెందిన అల్లూరి విక్రమాదిత్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భం తాళ్లపూడి మండలం ప్రక్కిలంక భక్తాంజనేయ స్వామి చిత్రపటాన్ని సమర్పించారు. అల్లూరి విక్రమాదిత్య తో కొద్ది సేపు గడిపి రాజకీయ విషయాలు చర్చించి నట్లు సమాచారం.




## గోపాలపురంలో వైసిపికి షాక్ 50 మంది మూకుమ్మడి రాజీనామా

**కాకినాడ,డిసెంబర్20 నీలగిరి వార్త**

తూర్పుగోదావరి జిల్లాలోని గోపాలపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.. గోపాలపురం మండలానికి చెందిన సుమారు 50 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకేసారి మూకుమ్మడిగా ఆ పార్టీకి రాజీనామా చేశారు. గోపాలపురం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఎప్పటి నుంచో విభేదాలు నడుస్తున్నాయి. అయితే పార్టీ అధిష్టానం, నియోజవర్గ ఇన్‌చార్జ్ ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకున్నారు. దీంతో ఆ ఇష్యూ కాస్తా చిలికిచిలికి గాలి వానగా మారింది. పార్టీ నాయకులు.. మండల స్థాయి నేతలను, గ్రామ స్థాయిలో ఉన్న నాయకులను పట్టించుకోవడంలేదని అలక వహించారు. ఈ క్రమంలోనే వైసీపీ నాయకులు మూకుమ్మడిగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. రాజీనామా చేసిన వారిలో మాజీ శాఫ్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, గోపాలపురం వైస్ ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు వారా సంగీత, పంచాయతీ ఉప సర్పంచ్, గ్రామ కమిటీ అధ్యక్షులు వింత అమర ప్రసాద్ రెడ్డి, గోపాలపురం గ్రామ సచివాలయ కన్వీనర్ ముద్దన మురళి, 50 మంది నాయకులు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. వీరంతా రానున్న రెండు రోజుల్లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. ఇప్పటికే వీరంతా గోపాలపురం ఎమ్మెల్యేతో మాట్లాడి ఆయన సమక్షంలో పార్టీలో చేరేందుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. కాగా పంచాయతీ ఎన్నికలు 2026 మార్చి తర్వాత జరగనున్న నేపథ్యంలో గోపాలపురం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇది భారీ షాక్ అని చెప్పవచ్చు.

## ధనుర్మాస వేళ మార్కాపురం నెహ్రూ బజార్లో ఘనంగా షిరిడి సాయిబాబా మహా పారాయణం

**మార్కాపురం డిసెంబర్ 20 నీలగిరి వార్త ప్రతినిధి.**

శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం నందు విష్ణు సహస్ర నామ పారాయణ మహా యజ్ఞం మార్కాపురం పట్టణం నందు నెహ్రు బజార్ లో వెలిసిన శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం నందు ధనుర్మాస సందర్భంగా డిసెంబర్ 20 శనివారం ఉదయం నుండి ముక్కోటి ఏకాదశి డిసెంబర్ 30 వరకు భక్తులు శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం స్తోత్రం ప్రారంభిచ్చినారు. 11 రోజులు పారాయణం తదుపరి డిసెంబర్ 31 వ తేదీ శ్రీ లక్ష్మి నారాయణ హోమము మరియు పూర్ణహుతి తదుపరి అన్నసంతర్పణ జరుపుచున్నట్లు మందిరం కార్యదర్శి గోపాలుని హరి హర రావు తెలిపినారు. కార్యక్రమం మందిరం అధ్యక్షులు పేరం సత్య నారాయణ, కోశాధికారి పి ఎల్ ఎన్ వి నాగరాజు, మందిరం మేనేజర్ సతీష్ కార్యక్రమం పర్యవేక్షణ చేస్తున్నారు.



## సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**- ఇప్పటికే 28లక్షల34 వేల మెట్రిక్ టన్నులు పూర్తి**

**- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

**విజయవాడ,డిసెంబర్20 నీలగిరి వార్త**

రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు.

# ఆనాటి ఘటనలు తలచుకుంటేనే భయమేస్తోంది

## నటి రాధికా ఆప్టే సంచలన వ్యాఖ్యలు

బాలీవుడ్‌తో పాటు సౌత్ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సినీ రంగంలో తన ఇరవై ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న వివక్ష అలాగే బాడీ షేమింగ్ గురించి ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ రోజులు గుర్తుకు వస్తే ఇప్పటికీ తన గుండె ఆగిపోయినంత పని అవుతుందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 2000వ దశకం చివరలో ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్ని దక్షిణాది సినిమాల్లో నటించాల్సి వచ్చిందని, అప్పుడు షూటింగ్ సెట్స్‌పై ఉన్న పరిస్థితులు అత్యంత దారుణంగా ఉండేవని ఆమె పేర్కొన్నారు. ఒక చిన్న ఊరిలో జరిగిన షూటింగ్ సమయంలో సెట్ అంతా మగవారే ఉండేవారని, అక్కడ తన శరీరాకృతి గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసేవారని రాధిక వెల్లడించారు. సెట్‌లో ఉన్నవాళ్లు నా బమ్స్ మరియు బ్రెస్ట్స్ దగ్గర ప్యాడింగ్ పెంచమని అడిగేవారు. 'అమ్మా.. మోర్ ప్యాడింగ్' అని పిలిచేవారు. ఆ మాటలు విన్నప్పుడు తనకు నవ్వాలో ఏడవాలో అర్థమయ్యేది కాదని రాధికా వాపోయింది. అప్పట్లో తనకు రక్షణగా మేనేజర్లు, ఏజెంట్లు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా ఆ మానసిక వేదనను అనుభవించానని, ఆ పరిస్థితులు తనను ఇప్పటికీ మానసిక గాయానికి గురిచేస్తాయని ఆవేదన చెందారు. హిందీ పరిశ్రమలో కూడా కొందరు ప్రభావవంతమైన వ్యక్తుల ప్రవర్తన నచ్చక తానంతట తానే పెద్ద ప్రాజెక్టుల నుంచి తప్పుకున్నానని, ఒకవేళ వారి పేర్లు బయటపెడితే ప్రపంచమంతా షాక్ అవుతుందని ఆమె తెలిపింది. పరిశ్రమలో ఉన్నత స్థాయిలో ఉన్న మహిళలు కూడా వ్యవస్థను మార్చడానికి ప్రయత్నించకపోవడం విచారకరమని అభిప్రాయపడిన రాధికా ఆప్టే, ప్రస్తుతం తన తాజా చిత్రం 'సాలీ మొహబ్బత్' జీ5లో స్ట్రీమ్ అవుతున్న సందర్భంగా ఈ విషయాలను పంచుకుంది.






# సామాజిక సందేశంతో వస్తోన్న దండోరా

గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, 'మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసిండ్రా ఆ దేవుడు..' అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి 'దండోరా' ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

# బిర్యానీ పాత్రలో సంపూర్ణేశ్ బాబు



నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది.

# వెన్నులో వణుకు పుట్టించేలా ఈషా

## 25న వస్తోన్న భారర్ థ్రిల్లర్

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఆ హారర్ థ్రిల్లర్ డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో విడుదలకు మందు ఆసక్తికరమైన వీడియోను టీమ్ పంచుకుంది. ఆత్మ అంటే అదేనేమో అంటూ హీరోయిన్ చెప్పే డైలాగు భయపెట్టేలా ఉంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. ట్రైలర్ మరియు ఈ వార్నింగ్ వీడియోలో కనిపించిన విజువల్స్ భయానకంగా ఉన్నాయి. ముఖ్యంగా పాడుబడిన బంగ్లా, క్షుద్ర పూజల సెటప్, బ్లూ అండ్ డార్క్ థీమ్ విజువల్స్ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి.

